www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



2 లో..

## కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు తొక్కి పెట్టారు?

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 339 | బుధవారం, 6 మే, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 339 | WEDNSDAY, MAY 6, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |



## రేపు విజయ్ ప్రమాణం

- తమిళనాట కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తు
- 7న ప్రమాణం చేస్తామని ప్రకటించిన టివికె చీఫ్
- గవర్నర్‌కు లేఖ రాసిన దళపతి

**చెన్నై, మే5:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తోంది. పార్టీ అధినేత విజయ్ శాసనసభాపక్ష నేతగా ఎన్నిక కావడంతో ఈనెల 7న కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణస్వీకర కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నాయి. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అనూహ్యంగా 108 స్థానాల్లో విజయం సాధించిన ప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 118 సీట్లను దక్కిం చుకోలేకపోయింది. మెజారిటీకి మరో 10 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం ఉంది. టీవీకే సారథ్యంలోని ప్రభుత్వానికి మద్ద తిచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సుముఖంగా ఉందని వినిపిస్తోంది. వామపక్ష పార్టీలు సైతం టీవీకే నేతలతో మిగతా 2లో..

# రాజీనామా చేయను



- 100కు పైగా సీట్లు లూటీ చేసి బిజెపి గెలిచింది
- బిజెపికి తొత్తుగా మారిన ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల కమిషనర్
- ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారి మీడియా ఎదుట మమతా బెనర్జీ వ్యాఖ్యలు

**కోల్‌కతా, (వార్త వేదిక సూర్య)-మే5:**

పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ కుట్రలతోనే గెలిచిందని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. బీజేపీకి ఈసీ ఏజెంట్‌గా మారిందని ఆక్షేపణ తెలిపారు. ఈ ఎన్నికలో ప్రధాన విలన్ ఎన్నికల సంఘమేనని విమర్శలు గుప్పించారు. 100పైగా సీట్లు లూటీ చేశారని, తాను ఎన్నికల్లో ఓడిపోలేదని చెప్పారు. అందువల్ల తాను రాజీ నామా చేసే ప్రసక్తి కూడా లేదన్నారు. లోక్‌భవ న్‌కు వెళ్లనని, రాజీనామా చేయమని తనను ఎవ రూ ఒత్తిడి చేయలేరని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసా రి విడియా సమావేశంలో మంగళవారంనాడు మమతాబెనర్జీ మాట్లాడుతూ..ఇసి, బిజెపిలపై ఘాటు విమర్శలు చేశారు. బిజెపి కనుసన్నల్లో ఇసి పనిచేసిందన్నారు. అమిత్ షా, ప్రధాని మోడీలు కలసి కటు'రలు చేశారని మండిపట్టారు. 'ఈ ఎన్నికల్లో విలన్‌గా ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహరించారు. బెంగాల్‌లో ఈవీఎంలను లూటీ చేశారు' అని మమత ఆరోపించారు. ఎలక్టానిక్ ఓటింగ్ మిషన్లు పోలింగ్ ముగిసిన తర్వాత కూడా 80 నుంచి 90 శాతం కంటే ఎక్కువ బ్యాటరీని కలిగి ఉండటం ఏమిటని ప్రశ్నించా రు. పోలింగ్‌కు రెండ్రోజుల ముందే అధికారులు తమ పార్టీపై దాడులు, కార్యకర్తల అరెస్టులు చే శారనిన్నారు. భవనీపూర్‌లో ఉద్దేశపూర్వకంగానే ఒక మిగతా 2లో..





# ₹1.52లక్షల కోట్లతో అభివృద్ధి

- మౌలిక సదుపాయాలు..వ్యవసాయ రంగానికి పెద్దపీట
- సెమీకండక్టర్ హబ్‌గా భారత్.. యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు
- రైల్వే నెట్‌వర్క్ బలోపేతానికి మూడు కీలక మార్గాల్లో 3, 4వ లైన్ల నిర్మాణానికి ఆమోదం
- ఎంఎస్ఎఈలకు మద్దతునిచ్చేలా ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీమ్
- చెరుకు రైతుల కోసం లక్ష కోట్లు కేటాయింపు
- మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు
- ఉన్నత న్యాయస్థానంలో మరో నలుగురు జడ్జిల పెంపు
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ:** దేశాభివృద్ధిని పరుగులు పెట్టించే దిశగా కేంద్ర క్యాబినెట్ ఇవాళ సంచలన నిర్ణయాలు తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో పలు కీలక ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు ఆమోదం తెలుపుతూ దాదాపు రూ. 1,52,702 కోట్ల నిధులను మంజూరు చేసింది. మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, సెమీకండక్టర్ రంగాలకు ఈ నిధులను కేటాయించారు.

### వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత..

రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రం భారీ కేటాయింపులు చేసింది. చెరుకు రైతులకు తీపి కబురు అందించింది. 2026-27 సంవత్సరానికి గాను చెరుకు ఫెయిర్ అండ్ రెమ్యునరేటివ్ ప్రైస్ కోసం ఏకంగా రూ. 1 లక్ష కోట్లను కేటాయించింది. కాటన్ మిషన్.. పత్తి ఉత్పాదకతను పెంచేందుకు మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ కింద రూ. 5,659 కోట్లు మంజూరు చేసింది.

### సెమీకండక్టర్ హబ్‌గా భారత్

టెక్నాలజీ రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ప్రకటించింది. మిగతా 2లో..

## విశాఖ రైల్వే జోన్
# గెజిట్ విడుదల

- రాయగడ కేంద్రంగా ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఏర్పాటు
- రైల్వేశాఖ ఉత్తర్వులు జారీ
- రైల్వేజోన్ ఏర్పాటుపై సిఎం చంద్రబాబు హర్షం
- చిరకాల స్వప్నం నెరవేరిందని ఎక్స్‌లో పోస్ట్

**విశాఖపట్టణం/అమరావతి, (వార్త వేదిక సూర్య)-మే5:**

విశాఖపట్టణం కేంద్రంగా కొత్త రైల్వేజోన్ గెజిట్‌ను కేంద్ర రైల్వే బోర్డు అధికారికంగా విడుదల చేసింది. జూన్ 1, 2026 నుంచి దక్షిణ కోస్తా రైల్వేను అధికారికంగా ప్రారంభించనుంది. ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో రాయగడ కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటైంది. వాల్తేరు డి విజన్‌ను విభజించి విశాఖపట్టణం, రాయగడ డివిజన్లుగా మార్పు చేసింది. దక్షిణ కోస్తా, ఈస్ట్ కోస్ట్, దక్షిణ మధ్య రైల్వేల పరిధిలో కీలక మార్పులు చేసింది. పాత వాల్తేరు డివిజన్‌లోని విశాఖ నగరం సహా పరి సర ప్రాంతాలు ఇకపై విశాఖపట్టణం మిగతా 2లో..



## 'ప్రాణహిత' చేవెళ్లకు
# జాతీయ హోదా కల్పించాలి




### పోలవరంకు జాతీయ హోదా ఇచ్చి తెలంగాణను విస్మరిస్తే ఎలా?

- ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వక పోవడం వివక్షే
- ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం సరికాదు
- నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమే
- పంట వ్యర్థాలను కాల్చకుండా బయో గ్యాస్ ప్లాంట్‌లకు సరఫరా
- ప్రధాని మోడీకి భట్టి విక్రమార్క విజ్ఞప్తి

**రాజన్నసిరిసిల్ల, (వార్త వేదిక సూర్య)-మే5:**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను పురస్కరించుకుని ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డి జైన్ చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహి త'చేవెళ్ల ప్రాజెక్టును తక్షణమే జాతీయ ప్రాజెక్టు గా ప్రకటించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భ ట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లా జిల్లా గంబిరావుపేట గ్రామంలోని పంతులుగారి తోటలో బయోస్టాట్రమ్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటే డ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి మంగళవారం డిప్యూ టి సీఎం భట్టి విక్రమార్క మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతులను ఉ ద్దేశించి ఆయన మాట్లాడారు.రాష్ట్ర విభజన చ ట్టం ప్రకారం తెలంగాణలోని ఒక ప్రధాన సాగునీ టి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని నాటి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామిని నెరవేర్చాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినప్పటి కీ, తెలంగాణలో ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా ఆ హోదా కల్పించకపోవడం తెలంగాణ రాష్ట్రం పట్ల చూపుతున్న వివక్షతకు మిగతా 2లో..



## ప్రముఖ నిర్మాత ఆర్‌బీ చౌదరి దుర్మరణం

- రాజస్థాన్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి
- సూపర్ గుడ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై తమిళ, తెలుగు, మలయాళంలో ఎన్నో విజయవంతమైన చిత్రాలను ఆయన నిర్మించారు

2 లో..

## మక్కల కొనుగోళ్లలో
# కావాలనే జాప్యం

- రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం
- నేటిలోగా సమాధానం రాకపోతే ఆందోళన తీవ్రం
- ప్రభుత్వాన్ని హెచ్చరించిన కెటిఆర్

2 లో..






## హైదరాబాద్‌లో బీఏఎస్ఎఫ్
# గ్లోబల్ సర్వీస్ హబ్

- తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం
- సుమారు 3,000 మందికి కొత్త ఉద్యోగ అవకాశాలు
- ఐటీ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

2 లో..

సంపుటి: 1 సంచిక: 339 వార్త వేదిక సూర్య బుధవారం, 6 మే, 2026

# ‘ప్రాణహిత’ చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

నిదర్శనమన్నారు. తెలంగాణలో రైతులు పండించే ప్రతి పంటను కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం, నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. కేవలం కొన్ని పంటలకే మద్దతు ధర ప్రకటించి మిగిలిన వాటి విషయంలో కేంద్రం తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని, రాష్ట్రం సేకరించిన ప్రతి గింజను కేంద్రమే సేకరించి సకాలంలో నిధులు విడుదల చేయాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం బహుళార్థక సాధక ప్రాజెక్టులను నిర్మించి, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రైతులకు ఆనేక రకాల ప్రోత్సహకాలు అందించి రైతులకు అండగా నిలబడిందన్నారు. వ్యవసాయ రంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ వరి గడ్డిని ముడిసరుకుగా ఉపయోగించి బయో గ్యాస్ ఉత్పత్తి చేసే బృహత్తర ఆలోచనను కాంగ్రెస్ ప్రభుత్వం కార్యరూపంలోకి తెస్తోందన్నారు. సాధారణంగా పంట కోతల అనంతరం రైతులు పొలాల్లోనే గడ్డిని కాల్చివేయడం వల్ల వాతావరణం కలుషితమై ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పడిపోతున్న తరుణంలో, ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని



ప్రోత్సహిస్తోందన్నారు. దీనివల్ల పర్యావరణానికి రక్షణ కలగడమే కాకుండా, రైతులకు వ్యర్థాల ద్వారా అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో, అభివృద్ధి చెందిన దేశాల బాటలో మన రైతాంగం కూడా అడుగులు వేయాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోందన్నారు. సమాజానికి ఆహారాన్ని అందించే రైతు, ఆరోగ్యకరమైన గాలిని కూడా అందించాలనే ఉద్దేశంతో పంట వ్యర్థాలను కాల్చకుండా బయో గ్యాస్ ఎ'లాంట్‌లకు సరఫరా చేయాలని కోరారు. మరోవైపు, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు పంట మార్పిడి విధానాన్ని రైతులు పాటించాలని కోరారు. కేవలం వరి విదనే ఆధారపడకుండా ఉద్యానవన పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి లాభదాయకమైన పంటల వైపు రైతులు దృష్టి సారించినప్పుడే ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని తెలిపారు. వీటి సాగు వల్ల రైతులకు ఆదాయం పెరగడమే కాకుండా సమాజానికి పోషక విలువలతో కూడిన ఆహారం అందించిన వారవుతారని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పండించిన ప్రతి గింజకూ కనీస మద్దతు ధర (ఓSఖ) కల్పించేందుకు కృతనిశ్చయంతో ఉందని. మద్దతు ధర ప్రకటించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాట చేసిందన్నారు. పాత పద్ధతులకు స్వస్తి పలికి, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారానే వ్యవసాయం పండుగలా మారుతుందని, ఈ మార్పులో రైతులందరూ భాగస్వాములు కావాలని కోరారు.

## మక్కల కొనుగోళ్లలో కావాలనే జాప్యం

జనగామ, (వార్త వేదిక సూర్య)-మే5:

రాష్ట్రంలో సుమారు 14 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పండించారని, అయితే ఆ మేరకు కొనుగోలు ప్రణాళికలు రూపొందించలేదని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం కేవలం 10 లక్షల టన్నుల పంటను మాత్రమే కొనుగోలు చేయాలని భావిస్తోందని, మిగతా పంటను నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. పంటను కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడం వల్ల వర్షాల కారణంగా పంట దెబ్బతింటుందని, దీంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. కేటీఆర్ వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీఆరఎస్ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికాయి. అనంతరం జనగామ మండలంలోని యశ్వంతపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ సందర్శించారు. అక్కడ రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం జరుగుతోందని రైతులు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. 15 నుంచి 20 రోజులుగా ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే స్పందించిన కేటీఆర్, మార్క్‌ఫెడ్ ఎండీ శ్రీనివాస్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి, మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విడియాతో మాట్లాడిన కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అలాగే మార్క్‌ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.22,000 కోట్ల అప్పులు తీసుకువచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాల కారణంగా అక్కడి నుంచి నిధులు రాకపోవడంతో, మార్క్‌ఫెడ్ నిధులను వాడుకుంటున్నారని చెప్పారు. తాను చెప్పిన లెక్కలు తప్పైతే ప్రభుత్వం రుజువు చేయాలని సవాల్ విసిరారు. రైతులను ఇలాగే ఇబ్బందులకు గురి చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని కేటీఆర్ హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, రేపటి వరకు గడువు ఇస్తున్నామని తెలిపారు. లేకపోతే రైతుల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

## ప్రముఖ నిర్మాత ఆర్‌బీ చౌదరి దుర్మరణం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే5:

చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖ నిర్మాత ఆర్‌బీ చౌదరి (76) దుర్మరణం చెందారు. రాజస్థాన్‌లోని ఉదయ్ పుర్‌లో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. సూపర్ గుడ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై తమిళ, తెలుగు, మలయాళంలో ఎన్నో విజయవంతమైన చిత్రాలను ఆయన నిర్మించారు. పలు సినిమాలను డిస్ట్రిబ్యూట్ చేశారు. 'రంగం' ఫేమ్ హీరో జీవా.. ఆర్‌బీ చౌదరి తనయుడే. మరో తనయుడు రమేశ్ 'విద్యార్థి' చిత్రంలో హీరోగా నటించారు. వీరితోపాటు మరో ఇద్దరు కుమారులున్నారు. రాజస్థానీ అయిన ఆర్‌బీ చౌదరి 1950లో మద్రాసులో జన్మించారు. పూర్తి పేరు రతన్‌లాల్ భగత్‌రామ్ చౌదరి. సినిమాల్లోకి రాకముందు స్టీల్, జ్యువెల్లరీ తదితర వ్యాపారాలు నిర్వహించారు.

## హైదరాబాద్‌లో బీఏఎసఎఫ్ గ్లోబల్ సర్వీస్ హబ్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే5:

హైదరాబాద్‌లో జర్మనీకి చెందిన అంతర్జాతీయ దిగ్గజం బీఏఎసఎఫ్ గ్లోబల్ సర్వీస్ హబ్‌ను ఏర్పాటు చేయనుంది. ఈమేరకు తెలంగాణ ప్రభుత్వానికి కీలక ఒప్పందం కుదిరింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 3,000 మందికి కొత్త ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు సంస్థ ప్రతినిధులు లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను స్థాపించనున్నట్లు ప్రకటించారు. ఈ హబ్ ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్సెస్ సేవలకు వ్యూహాత్మక కేంద్రంగా పని చేయనుంది. గ్లోబల్ సర్వీస్ డెలివరీ నెట్‌వర్క్‌కు హైదరాబాద్ కీలక కేంద్రంగా మారనుంది.160 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ అంతర్జాతీయ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 200 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. హైదరాబాద్‌లో భారీ పెట్టుబడి ద్వారా తన సేవలను మరింత విస్తరించనుంది. తెలంగాణలో మరో మెగా గ్లోబల్ కంపెనీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడంపై ప్రభుత్వం సంతోషం వ్యక్తం చేసింది. హైదరాబాద్‌పై అంతర్జాతీయ కంపెనీల నమ్మకం మరింత పెరుగుతోందని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం నాడు ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జర్మన్ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్ ల సమక్షంలో బిఎఎస్ ఎఫ్ గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు టోబియాస్ డ్రాట్ తెలంగాణ లైఫ్‌సైన్సెస్ సీఈఓ సర్వేశ్ సింగ్ కు లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందజేసారు. సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఈ ఏడాది 100 జిసిసిల ఏర్పాటును లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. వీటి ద్వారా లక్ష మంది ఐటి నిపుణులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని తెలిపారు. హైదరాబాద్ కేవలం కార్యాలయాల కేంద్రంగా మాత్రమే కాకుండా, ఆవిష్కరణలు, ఇంజినీరింగ్ రంగాల్లో ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేస్తున్నట్టు శ్రీధర్ బాబు తెలిపారు. ఇందులో భాగంగా కృత్రిమ మేధస్సు ఆధారిత కేంద్రం ఐకామ్, యంగ్ ఇండియా స్కిల్స్ యనివర్సిటీ, 200 ఎకరాల్లో ఏఐ సిటీ, క్వాంటమ్ హబ్, జీవ విజ్ఞాన పరిశోధన్ సంస్థ '1 బయోల్యాబ' లను ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. 160 సంవత్సరాల చరిత్ర కలిగిన బిఎఎస్ ఎఫ్ ప్రపంచవ్యాప్తంగా 200కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 234 కర్మాగారాలు, 1,08,000 మంది ఉద్యోగులతో పనిచేస్తున్న ఈ సంస్థ వార్షిక ఆదాయం దాదాపు 5 లక్షల కోట్ల రూపాయలు (60 బిలియన్ డాలర్లు). ప్రపంచంలోని పలు నగరాలతో పోటీ పడి హైదరాబాద్ ఈ ప్రతిష్ఠాత్మక అవకాశాన్ని దక్కించుకోవడం రాష్ట్రానికి దక్కిన గౌరవం. న్విడియా, మైక్రోసాఫ్ట్, గూగుల్, వాన్‌గార్డ్, ఎలీ లిల్లీ, మారియట్ ఇంటర్నేషనల్ లాంటి దిగ్గజ సంస్థలు ఇక్కడ జిసిసిలు ఏర్పాటు చేసి హైదరాబాద్ నగరానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయని శ్రీధర్ బాబు తెలిపారు.

## మమత వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం

• రాజీనామా చేయనంటే డిస్మిస్ చేస్తారు • అసోం సిఎం హిమంత్ బిశ్వశర్మ ఘాటు వ్యాఖ్యలు

గువాహటి, (వార్త వేదిక సూర్య)-మే5:

పశ్చిమబెంగాల్‌లో తాను ఓడిపోలేదని, రాజీనామా చేసేది లేదని టీఎంసీ అధినేత్రి మమతాబెనర్జీ చేసిన వ్యాఖ్యలపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఘాటుగా స్పందించారు. 'అప్పుడు ఒకటే మార్గం ఉంటుంది. డిస్మిస్ చేయడమే' అని ఒక ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు. చాలా కాలంగా ఆమెను ప్రజలు భరిస్తూ వచ్చారని వ్యాఖ్యానించారు. ఇంకా భరించరని, రాజ్యాంగ విరుద్ధ ప్రకటనలు చేయడం ద్వారా ఆమె నైజం ఏమిటో మరోమారు తెలిసిందన్నారు. ఓటమి తరవాత హుందాగా ఒప్పుకుని రాజీనామా చేయాల్సింది పోయి, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చట్టం ఒప్పుకోదన్నారు. మడుసార్లు అధికారంలో కొనసాగిన మమతా బెనర్జీ తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై మంగళవారంనాడు విడియా సమావేశంలో ఘాటుగా స్పందించారు. బెంగాల్‌లో తాను బీజేపీతో పోరాడలేదని, ఆ పార్టీ కోసం పనిచేసిన ఎన్నికల సంఘంతో పోరాడానని, తన జీవితంలో ఇలాంటి ఎన్నికలు ఎప్పుడూ చూడలేదని అన్నారు. ప్రధాని ఎన్నికల కమిషనర్‌ను 'విలన'గా పేర్కొన్నారు. ఎన్నికల సంఘంతో కలిసి బీజేపీ గేమ్ ఆడిందని, 100 స్థానాలను బీజేపీ లూటీ చేసిందని అన్నారు. ఇది తమ ఓటమి కాదని, అందువల్ల రాజీనామా చేయనని, రాజ్‌భవన్‌కు వెళ్లనని చెప్పారు. మతాబెనర్జీ రాజీనామాకు నిరాకరిస్తే రాష్ట్రపతి పాలన అమల్లోకి తెచ్చే అవకాశాలుండవచ్చని వినిపిస్తుండగా, ఆ అవసరం లేదని ఎన్నికల కమిషన్ వర్గాలు తెలిపాయి. అసెంబ్లీ ఎన్నికల గడువు ముగియడానికి ముందే గెలిచిన పార్టీని ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా గవర్నర్ ఆహ్వానిస్తే చాలని పేర్కొన్నాయి. పశ్చిమబెంగాల్ ప్రస్తుత అసెంబ్లీ గడువు మే 7తో ముగియనుంది. అయితే రెండ్రోజుల తర్వాత మే 9న కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి బీజేపీ సన్నాహాలు చేస్తోంది.

## రూ. 1,52లక్షల కోట్లతో అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

క్రిస్టల్ మ్యాట్రిక్స్ లిమిటెడ్.. సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటు కోసం ఈ సంస్థకు రూ. 3,068 కోట్లు కేటాయించారు. సుచి సెమికాన్ ప్రైవేట్ లిమిటెడ్.. మరో యూనిట్ కోసం రూ. 868 కోట్లు మంజూరు చేశారు. రైల్వే నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు మూడు కీలక మార్గాల్లో 3వ, 4వ లైన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. నగద - మథుర రైల్వే లైన్ నిర్మాణానికి రూ. 16,403 కోట్లు, గుంతకల్ - వాడి లైన్ నిర్మాణానికి రూ. 4,758 కోట్లు కేటాయించారు. ఇది తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు ఎంతో మేలు చేకూరుస్తుంది. బుర్హవాల్ - సీతాపూర్ రైల్వే లైన్‌కు రూ. 2,276 కోట్లు కేటాయించారు. వీటితో పాటు మరికొన్ని ఇతర కీలక నిర్ణయాలను కేంద్ర క్యాబినెట్ తీసుకుంది. ఎంఎస్ఎంఇలకు మద్దతునిచ్చేలా ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీమ్ కోసం రూ. 18,100 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. షిప్పింగ్ రంగం.. వడినర్‌లో ఓడల మరమ్మత్తుల సౌకర్యాల అభివృద్ధికి రూ. 1,570 కోట్లు కేటాయించారు. సుప్రీంకోర్టు బలోపేతం.. అత్యున్నత న్యాయస్థానం పనితీరును మరింత మెరుగుపరచడానికి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఒక కీలక విధాన నిర్ణయాన్ని క్యాబినెట్ ఆమోదించింది. దీంతోపాటు, సుప్రీంకోర్టులో మరో నలుగురు న్యాయమూర్తులను పెంచడానికి కూడా కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో దేశ అత్యున్నత న్యాయస్థానంలో జడ్జిల సంఖ్య 33 నుంచి 37కు చేరుతుంది. ఈ భారీ కేటాయింపులు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, భారీగా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాయని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేసింది.



## విశాఖ రైల్వే జోన్ గెజిట్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

డివిజన్‌గా మార్చింది. రాయగడ కేంద్రంగా ఏర్పాటయ్యే కొత్త డివిజన్ ఈస్ట్ కోస్ట్ రైల్వే కింద పనిచేస్తుందని రైల్వే బోర్డు స్పష్టం చేసింది. దక్షిణ కోస్తా రైల్వే పరిధి కొత్త జోన్ పరిధిలోకి గుంతకల్, గుంటూరు, విజయవాడ, విశాఖపట్టణం డివిజన్లను ఏర్పాటుచేసింది. ఇకపై సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లు మాత్రమే దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉంటాయని తెలిపింది. ఖుర్దా రోడ్ డివిజన్‌లో గల 'ఇచ్ఛాపురం నుంచి పలాస' వరకు గల మార్గాన్ని విశాఖపట్టణం డివిజన్‌కు బదిలీ చేసింది. గుంతకల్ డివిజన్ నుంచి 'రాయచూర్ ' వాడి సెక్షన' సికింద్రాబాద్ డివిజన్‌కు బదిలీ అయింది. పగిడిపల్లి ' విష్ణుపురం మార్గాన్ని.. గుంటూరు డివిజన్ నుంచి సికింద్రాబాద్ డివిజన్‌కు మార్పు చేసింది. కొండపల్లి ' మోటుమర్రి మార్గాన్ని సికింద్రాబాద్ డివిజన్ నుంచి విజయవాడ డివిజన్‌కు బదిలీ చేసింది. రాయగడ, విశాఖపట్టణం డివిజన్ల మధ్య సింగపూర్ రోడ్ ' విజయనగరం కొత్త సరిహద్దు ఖరారు చేసింది. సౌత్ పోస్ట్, ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజన్ల మధ్య స్పష్టమైన సరిహద్దు కిలోమీటర్లను గెజిట్‌లో రైల్వే బోర్డు వెల్లడించింది. ఈ మార్పులన్నీ జూన్ 1, 2026 నుంచి అమల్లోకి వస్తాయని నోటిఫికేషన్‌లో రైల్వే బోర్డు స్పష్టం చేసింది.

### రైల్వేజోన్ ఏర్పాటుపై సిఎం చంద్రబాబు హర్షం

విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ గెజిట్‌ను విడుదల చేయడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ రైల్వే జోన్ ఏర్పాటు ద్వారా ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని తెలిపారు. మంగళవారం విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వ గెజిట్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. ఏపీ విజ్ఞప్తిని మన్నించి చరిత్రాత్మక గెజిట్‌ను విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలియ జేస్తు న్నట్లు చెప్పారు. 2026, జూన్ 1వ తేదీ నుంచి విశాఖపట్నం కేంద్రంగా జోన్ అధికారిక కార్యకలాపాలు ప్రారంభం కాను న్నాయని సీఎం చంద్రబాబు వివరించారు. వాల్తేరు డివిజన్ పున ర్వ్యవస్థీకరణలో భాగంగా పలాస ' ఇచ్ఛాపురం వంటి కీలక సెక్షన్లను విశాఖ డివిజన్‌లో విలీనం చేయడం ద్వారా ఉత్తరాంధ్ర రవాణా రంగం ముఖచిత్రాన్ని మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పాటైన విశాఖపట్నం డివిజన్, రాయగడ డివిజన్‌ల మధ్య సమన్వయంతో రైల్వే వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఏపీ సీఎం ఆకాంక్షించారు. రాష్ట్రాభివృద్ధికి.. ప్రత్యేకించి ఉత్తరాంధ్ర పారిశ్రామిక వృద్ధికి ఈ రైల్వే జోన్ ఏర్పాటు దోహద పడుతుందని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఇదిలావుంటే విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు రాష్ట్ర ప్రగతిపై కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు అన్నారు. కొత్త రైల్వేజోన్‌తో రైళ్ల సంఖ్య పెరిగి కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. రాయగడ డివిజన్ పరిధిలోకి కేకేలైన్ వెళ్లినా ఎలాంటి నష్టం ఉండదని తెలిపారు.

## రేపు విజయ్ ప్రమాణస్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

సంప్రదింపులు సాగిం చనున్నట్లు చెబుతున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‘5, వీసీ కే‘2, సీపీఐ‘2, సీపీఎం‘2 సీట్లు గెలుచుకున్నాయి. ఐయఎంఎల్, డీఎండీకే, పీఎంకే పార్టీలను నుంచి కూడా టీవీకేకు మద్దతు ల భించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. కాగా, ప్రభుత్వం ఏ ర్పాటుకు తమను ఆహ్వానించాల్సిందిగా గవర్నర్ రాజేంద్ర ఆర్లే కర్‌కు విజయ్ మంగళవారంనాడు లేఖ రాసినట్టు తెలుస్తోంది. మెజారిటీ నిరూపించుకునేందుకు రెండు వారాలు గడువివ్వాలని ఆ లేఖలో కోరినట్టు సమాచారం. మరోవైపు, ఓటమి నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తన పదవికి రాజీనామా చేశారు. గవర్నర్‌ను కలిసి రాజీనామా పత్రాన్ని సమర్పించారు. దానిని గవర్నర్ ఆమోదించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యేంత వరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని స్టాలిన్‌ను గవర్నర్ కోరారు.

కరీంనగర్ బంగారం షాపు చోరీ

# ధర్మపురి లాడ్జిలో దొంగల బస

• సిసి ఫుటేజ్ ఆధారంగా దొంగలను గుర్తించే పని

కరీంనగర్, (వార్త వేదిక సూర్య)-మే5:

కరీంనగర్‌లోని బంగారం షాపు చోరీ కేసులో దర్యాప్తును పోలీసులు వేగవంతం చేశారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలోని ఒక లాడ్జిలో దుండగుల ముఠా బస చేసినట్లు గుర్తించారు. గోదావరి తీరం పక్కనే ఉన్న ప్రైవేట్ లాడ్జిలో వారు రెండు రోజులు ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. మే 3వ తేదీ ఉదయం లాడ్జిని ఖాళీ చేసిన ఈ ముఠా.. బైక్‌లపై మట్టి రోడ్డు ద్వారా కరీంనగర్ చేరుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ధర్మపురి నుంచి బయలుదేరిన ఈ ముఠా.. ధర్మారం, పెగడపల్లి, రామడుగు మండలాల విదుగా కరీంనగర్‌కు చేరుకుందని సీసీ కెమెరాల ద్వారా పోలీసులు నిర్ధారించుకున్నారు. ఈ సందర్భంగా ధర్మపురిలో వీరు బస చేసిన లాడ్జిని పోలీసులు తనిఖీ చేశారు. అలాగే సీసీ టీవీ ఫుటేజ్‌ను పోలీసులు జల్లెడ పడుతున్నారు. అదే సమయంలో వారి ఫోన్ కాల్స్‌ను సైతం పోలీసులు పరిశీలిస్తున్నారు. పక్కాగా రెక్కీ చేసిన తర్వాతే కరీంనగర్‌లోని పీఎంజే దుకాణంలో చోరీ చేసి.. సిబ్బందిపై కాల్పులు జరిపినట్లు పోలీసులు ఒక నిర్ధారణకు వచ్చారు. మే 3వ తేదీన కరీంనగర్‌లోని పీఎంజీ జ్యువెలరీ షాపులో భారీగా బంగారం చోరీ జరిగింది. బైక్‌లపై సాధారణ కస్టమర్లలాగా వచ్చిన ఐదుగురు నిందితులు.. షాపులో క్షణాల్లో బీభత్సం సృష్టించారు. తుపాకులతో సిబ్బందిని బెదిరించడంతో పాటు.. వారిపై కాల్పులు జరిపారు. దీంతో పలువురు గాయపడ్డారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి.. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వారిని పట్టించిన వారికి నగదు బహుమతిగా ఇస్తామని పోలీసులు ప్రకటించారు.

## కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు తొక్కి పెట్టారు?



హనుమకొండ, (వార్త వేదిక సూర్య)-మే5:

బిఆరఎస్, బిజెపిలవి కుమ్మక్కు రాజకీయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. బిఆరఎస్‌తో కుమ్మక్కు కాకపోతే కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదన్నారు. మోడీకి దమ్ముంటే తెలంగాణకు వచ్చేలోగా సిబిఐ విచారణకు ఆదేశించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాత ప్రభుత్వం నడుస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లు పట్టిందని విమర్శించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా రైతులకు రూ.21వేల కోట్లు చెల్లించామని చెప్పారు. ప్రజా పాలన‘ ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెగా రైతు మేళా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో వరి వేస్తే ఉరి అన్నారని, కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరివేసిన లరైతులకు మద్దతు ధర కల్పిస్తూ.. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. ‘రైతులకు ఎకరానికి రూ.12వేల ఆర్థిక సాయంతోపాటు వ్యవసాయ పరికరాలు ఇస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌కు రూ.1200 కోట్లు చెల్లిస్తున్నాం. రైతును రాజు చేసే వరకు విశ్రమించబోము‘ అని పొంగులేటి అన్నారు.

## రాజీనామా చేయను

(మొదటి పేజీ తరువాయి)

ప్లాన్ ప్రకారం తనను ఓడించారని, ఎన్నికల కమిషన్‌ను దుర్వినియోగపరిచి బీజేపీ విజయం సాధించిందని, తన జీవితంలో ఎప్పుడూ ఇలాంటి ఎన్నికలు చూడలేదని అన్నారు. కౌంటింగ్ సెంటర్లలో టీఎంసీ కార్యకర్తలను కొట్టారని, తనను 'సీఆర్‌పీఎఫ్ గూండాలు' పొత్తికడుపులో తన్ని కౌంటింగ్ సెంటర్ నుంచి గెంటేశారని తీవ్రారోపణలు చేశారు. ఎసఐఆర్ నుంచి 90 లక్షల ఓట్లను తొలగించారనీ, కోర్టుకు వెళ్లడంతో 32 లక్షల ఓట్లు చేర్చారని, టీఎంసీని ఓడించేందుకు అన్నిరకాలుగా ఎత్తుగడలు పన్ని 100 సీట్ల వరకూ బీజేపీ లూటీ చేసిందని విమర్శించారు. ఈ మొత్తం ఉదంతంలో 'ఇండి' కూటమి తన వైపే ఉందని తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తనతో మాట్లాడారని, అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్, హేమంత్ సోరెన్ తదితరులు ఫోను చేసి సపోర్టుగా నిలిచారని చెప్పారు. 'ఇండి' కూటమిలోనే తాను కొనసాగుతానని కూడా స్పష్టం చేశారు.

## పిడుగులతో కూడిన వర్షాలు

విశాఖపట్టణం, (వార్త వేదిక సూర్య)-మే5:

తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణశాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాబోయే మడు రోజుల పాటు పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు విదుగా కొమోరిన్ ప్రాంతం వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. ఈ పరిస్థితుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం, విశాఖప ట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు, పార్వతీ పురం మన్యం జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశముందని అంచనా వేశారు. అదేవిధంగా తిరుపతి, చిత్తూరు, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. పిడుగుపాటు ప్రమాదం ఉన్నందున ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద ఆశ్రయం తీసుకోకూడదని ప్రజలకు సూచించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

నల్గొండ టౌన్ మే 5 (వార్తవేదిక సూర్య)

ఈ సందర్భంగా పెద కాపర్తి కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన దా న్యం వివరాలు, హమా లీ లు,ట్రక్ షీట్లు, మిల్లుల ట్యాగింగ్ చే సిన వాహనాలు, టార్పాలిన్లు, తది తర వివరాలను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, కేంద్రం నిర్వాహకు ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కాగా ఇప్పటివరకు ఈ కేంద్రానికి 25 వేల క్వింటాళ్ల దాన్యం వచ్చింద ని, ఇందులో 7000 క్వింటాళ్లు కొనుగోలు చేయడం జరిగిందని, ట్యా బ్ ఎంట్రీ కూడా పూర్తి చేశామని, ఇంకా కొ నుగోలు కేంద్రంలో 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉన్నట్లు అధికారులు వివరించారు. పెదకా పర్తి కేంద్రం పెద్ద సెంటర్ అ.యినం దున అన్ని పెద్ద సెంటర్లలో 10 నుం డి 20 వరకు ఎక్స్ట్రా లారీలు ఏ ర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ సివిల్ సప్లై కమిషనర్ కు వివరించారు. హమాలీల కొ రత లేకుండా మిల్లర్లకు ముందే సమా చారం ఇవ్వడం జరి గిందని, ఒక్కో క్క కొనుగోలు కేంద్రంలో 30 వరకు హమాలీ లు ఉన్నారని, అదేవిధం గా మిల్లుల్లో సైతం 30 నుండి 35 వరకు హమాలీలను ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శా ఖ కమిషనర్ స్టీఫెన్ ర వీంద్ర మాట్లా డుతూ ట్యాబ్ ఎంట్రీ నూటికి నూ రు శాతం కావాలని, కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని శుభ్రపరిచేం దుకు డ్రయ్యర్లు, శుభ్రపరిచే విధా నాలను అడిగి తెలుసుకున్నారు. గన్ని బ్యాగుల వివరాలను, టార్పా లిన్లను అడిగారు. అవసరమైతే ఎ క్స్ట్రా టార్పాలిన్లు కొనుగోలు కేం ద్రాలలో పెట్టాలని ఆయన ఆదేశా లు జారీ చేశారు. అనంతరం కమి షనర్ వట్టిమర్తిలో ఉన్న సిద్ధార్థ రైస్ ఇండ స్ట్రీస్ ను సందర్శించి అ క్కడ ఎంత మంది హమాలీలు ఉ న్నారని? అడగ గా 35 మంది ఉ న్నారని తెలిపారు. ఆన్ లోడింగ్, వెహికల్ రోటేషన్ పెంచాలని చె ప్పారు.అంతేకాక సిస్టం ద్వారా ధాన్యం వివరాల అప్లోడింగ్ ,ట్యాబ్ ఎంట్రీ వివ రాలను ఆయన పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరో జు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేస్తున్నామ ని చెప్పారు. ట్యాబ్ ఎంట్రీ పెండింగ్ ఉన్న కొను గోలు కేంద్రాలపై ఎక్కు వ దృష్టి కేంద్రీకరించాలని, మిల్లుల లో స్థలం లేకుంటే ఇంటర్మీడియట్ గోడౌన్లకు తరలించాలని, ధాన్యం తరలింపు తో పాటు, మరిన్ని వా హనాలు ఏర్పాటు చేయాలని ట్రా న్స్పోర్ట్ శాఖ డిప్యూటీ కమిషనర్ వాణిని సివిల్ సప్లైస్ కమీషనర్ ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ రోహిత్ సింగ్,జిల్లా ఎస్పీ శ రత్చంద్ర పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, పౌర సరఫరాల శాఖ జీఎం నాగేశ్వర రావు, ట్రా న్స్పోర్ట్ డిప్యూ టీ కమిషనర్ వాణి, పౌరసరఫరాల శాఖ అధికారి వెంక టేశం, డిఎం.రాంపతి నాయక్, డిసీ ఓ పత్యానాయక్, మార్కెటింగ్ శా ఖ ఎడి ఛాయాదేవి, చిట్యాల తహ సిల్దార్ విజయ్ ఉన్నారు.



# లారీలు, కొరత లేకుండా తూకంలో మిల్లర్ల మోసాని అరికట్టాలి





## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్

దేవరకొండ మే 5 (వార్తా వేదిక సూర్య ):-

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి, లారీలు కొరత లేకుండా చూడాలని, తూకంలో మిల్లర్ల మోసాన్ని అరికట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కొండ మల్లేపల్లి మండల పరిధిలోని చిన్న అడిసర్లపల్లి కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన రైతుకు కొనుగోలు కేంద్రాలలో కూడా అన్యాయాన్నికి గురకావడం ఏంటని ప్రశ్నించారు.మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని పంపడానికి లారీలు లేవనే సాకుతో రోజుల తరబడి కొనుగోలు కేంద్రాలలో రైతులు ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్స్ దగ్గరికి చేరుకున్న ధాన్యాన్ని క్వింటా కు రెండు నుండి నాలుగు కేజీలు తరువు తీస్తున్నారని మిల్లు యజమానులపై చర్య తీసుకోవాలని, సంబంధిత అధికారులు నీమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని, అధికారులు జోక్యం చేసుకొని పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు జరిగేటట్లు బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు ప్రశ్నిస్తే తాలుందని నూకలు అవుతున్నాయని రకరకాల కారణాలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. వ్యాపారులు గ్రామాల్లో రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేసి మార్కెట్లో రైతుల పేరుతో అమ్ముతున్నా మాది రైతు ప్రభుత్వం ప్రతి గింజ కొంటామని గొప్పలు పలికిన సర్కారుకు రైతుల సమస్యలు అర్థం కావడం లేదని ప్రశ్నించారు ధాన్యం కొనుగోలు లో జరుగుతున్న జాప్యం రైతులను మోసం చేస్తున్న విధానానికి వ్యతిరేకంగా ఈనెల 11న జరిగే కలెక్టరేట్ ధర్నాకు రైతంగం పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కావలి కృష్ణయ్య రైతులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# జనాగ్రహ సభను విజయవంతం చేయాలి

## పోతేపాక సాంబయ్య

దేవరకొండ మే 5 (వార్తా వేదిక సూర్య ):-

తెలంగాణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించబడనున్న జనాగ్రహ సభను విజయవంతం చేయాలనే లక్ష్యంతో కొండమల్లేపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షులు భూతరాజు భరత్ కుమార్ నాయకత్వంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సభకు భారత దేశ ప్రధాన మంత్రి గౌరవనీయులు నరేంద్ర మోడీ విచ్చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు, మండల ఇంచార్జ్ పోతేపాక సాంబయ్య మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల వల్ల దేశ ప్రజల్లో విశ్వాసం పెరిగిందని తెలిపారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో విజయం సాధించిందని, ఇతర రాష్ట్రాల్లో కూడా పార్టీ బలపడుతోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ పార్లమెంట్ కన్వీనర్ నక్క వెంకటేశ్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు వనం నరేందర్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు వరిగుప్పల వెంకటయ్య, యువమోర్చా సోషల్ మీడియా కన్వీనర్ నెల్లికంటి గోపి, కుర్ర చందు నాయక్, వశ్య నాయక్, విజయ్ నాయక్, లక్ష్మణ్, బాబూజీ, వెంకటేష్, చందు, ఉదయ్, నాగ కార్యక్రమంలో పాల్గొన్నారు



# విద్యార్థులు లక్ష్య సాధన దిశగా ప్రయత్నం చేయాలి

## జిల్లా కలెక్టర్ బడుగు చంద్ర శేఖర్

నల్లగొండ బ్యూరో, మే 5 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన పద్మనగర్ లో గల మిర్యాల కమలమ్మ వెంకటేశం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ బడుగు చంద్ర శేఖర్ పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మిర్యాల కమలమ్మ వెంకటేశం ప్రభుత్వ పాఠశాల దాత మిర్యాల యాదగిరి సోదరులను అభినందించారు. ఎల్లవేళలా పాఠశాలకు అందుబాటులో ఉంటూ పాఠశాలకు అవసరమైన సహాకారం అందిస్తున్నందుకు అభినందించారు. ఈ సందర్భంగా మిర్యాల యాదగిరి మాట్లాడుతూ ..మా తల్లి తండ్రులు మిర్యాల కమలమ్మ వెంకటేశం పేరుతో ప్రభుత్వ పాఠశాలను పేద విద్యార్థులు చదువుకోవటానికి నిర్మించామని, అంతే కాకుండా ఎల్లవేళలా విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తూ, పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందిస్తున్నామని, ఈ విధంగా మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో చదవటానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు జెస్సీ 558, పి. స్వాతి 543, సి.హెచ్ గీతాంజలి 539, ఎస్.శ్రీ హర్షిత 539, ఎస్ . కారుణ్య 530, ఎన్.మణికంఠ 527, పి. శివ సాహితీ 505, కె.పూజ 500 లను అభినందించారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ ఉష ను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన పురస్కార గ్రహీత గంజి రాజేందర్, కాలనీ వాసులు చెరిపెల్లి జయప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయులు అనిత, విజయ్ కుమార్, నరేష్, సాఫియా, సిబ్బంది రాపోలు సుధర్మ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పీఏ పల్లి మండలం పర్యటన

దేవరకొండ మే 5 (వార్తా వేదిక సూర్య):-

పీఏ పల్లి మండలం పర్యటన సందర్భంగా పార్టీ బి ఆర్.ఎస్ పార్టీ నాయకులతో కలిసి టిఫినీ చేస్తున్న దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్ టిఫిన్ ఈ కార్యక్రమంలో ఉమ్మడి పీఏ పల్లి మండల అధ్యక్షులు వల్లపురెడ్డి గుడిపల్లి సర్పంచ్ కొండ్రెడ్డి రాజశేఖర్ రెడ్డి సుధాకర్ గౌడ్ , మహేందర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు





# అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత

గట్టుప్పల్, మే5.వార్త వేదిక సూర్య:

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మట్టి 21 టిప్పర్లను గట్టుప్పల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై సంజీవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి జిల్లా వలిగొండ మండలం గోకారం గ్రామం నుండి ఇటికబట్టీలకు ఉపయోగించే మట్టిని నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామం మీదుగా అక్రమంగా మట్టిని తరలిస్తున్న సమాచారాన్ని సోమవారం రాత్రి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని మట్టి తరలిస్తున్న టిప్పర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సంజీవరెడ్డి తెలిపారు.

# మణిపాల్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రామావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ మే 5 (వార్తా వేదిక సూర్య ):-



పెద్ద ఆడిశర్ల పల్లి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ మండలంపార్టీ కార్యకర్త మనిపాల్ కు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్, మండల పార్టీ అధ్యక్షులు వలపు రెడ్డి , మహేందర్ , గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నర్సింహ, ఎర్ర యాదగిరి,మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లలో సర్కార్ విఫలం

గట్టుప్పల.మే 5 వార్త వేదిక సూర్య:



ధాన్యం కొనుగోళ్లలో సర్కారూ విఫలమైందని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీషేలం.మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులను ఉద్దేశించి వారు మాట్లాడారు. ఇప్పటివరకు వడ్ల రాసులు 247 పొయ్యగా ఇందులో 44 మంది రైతుల వడ్లు కాంటా వేయడం జరిగింది.మొత్తం ఇప్పటివరకు 15 లారీలు ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది ప్రభుత్వం తక్షణమే లారీల కొరత నివారించి రైతుల వడ్లని వేగవంతంగా కొనుగోలు చేసి కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు వెయ్యాలని శ్రీశైలం కోరారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ అచ్చిని శ్రీనివాస్, రైతు సంఘం మండల అధ్యక్షుడు మూసుకు బుచ్చిరెడ్డి, రైతులు బలం అచ్చాలు, చినగౌని అండాలు,ఎం జంగమ్మ, ఎన్ లక్ష్మయ్య, రాచమల్ల లక్ష్మయ్య, లక్ష్మీ, జంగమ్మ, సత్తయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు

# దేవరకొండ మున్సిపాలిటీ నూతన కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు



దేవరకొండ మే 5 (వార్తా వేదిక సూర్య ):-

దేవరకొండ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా విధుల్లో చేరిన రామ్ దుర్గా రెడ్డినీ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయనను కలిసి మెమొంటో అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు . మారుమూల ప్రాంతమైన దేవరకొండ ప్రాంతానికి రావడం చాలా సంతోషదాయకం అన్నారు. మీరు ఈ ప్రాంతంలో పేద వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తూ పేదలను అక్కున చేర్చుకునే విధంగా ఉండాలని మా వంతుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, రెడ్డి కోటేశ్వరరావు, అంకం చంద్రమౌళి,లావుడి బాషా చౌహన్,పున్న వెంకటేష్ నేత, భీమవరం శివ గౌడ్, బొమ్మిడి వెంకటయ్య పున్న బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు



# ముమ్మురంగా డ్రైనేజ్ పనులు

దేవరకొండ మే 5 (వార్త వేదిక సూర్య ):-

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఉన్న గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం గా కొనసాగుతున్నాయి కొండమల్లేపల్లి లో గత కొంతకాలంగా పెండింగ్లో ఉన్నటువంటి మురుగునీటి కాలువ సమస్య పరిష్కారమే తమ ధ్యేయంగా గ్రామంలోని ప్రధాన వీధుల్లో ప్రధాన మురికినీటి కాలువల పనులను స్థానిక సర్పంచ్ పసునూరు యుగేందర్ రెడ్డి ప్రారంభించి పర్యవేక్షించడం జరిగింది వర్షాకాలంలో వర్షం నీరు మరియు మురుగునీరు నిలిచిపోకుండా అధిక నాణ్యత కలిగిన పైపులతో నిర్మాణం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రధాన మురుగునీటి కాలువ పనులు మెరుగు పడటం వల్ల గ్రామంలో ప్రజలకు దోమల బెడద తగ్గి గ్రామ ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని గ్రామ సర్పంచ్ పసునూరి యుగంధర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మా వెంకటయ్య వార్డు మెంబర్స్ బిజిలి లింగం గంట మల్లేష్ యాదవ్ కాంట్రాక్టర్ వెంకటేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# మన చద్దన్నం మెయిన్ స్టాల్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

నల్లగొండ బ్యూరో, మే 5 (వార్తా వేదిక సూర్య )



తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా నల్లగొండ లో ప్రారంభమైన మన చద్దన్నం న్యాచురల్ ఫుడ్ స్టాల్ రెండు తెలుగు రాష్ట్రాలలో ఎంతోమందికి ఆరోగ్యాన్ని ఉపాధిని అందిస్తూ విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం నల్లగొండ పట్టణంలో ఎన్జీ కాలేజీ ముందు ఉన్న మన చద్దన్నం మెయిన్ స్టాల్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలకు అదనపు ఎస్పీ జి రమేష్" హాజరై కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు కల్తీ లేని ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తూ, ఇప్పటికి రెండు రాష్ట్రాల్లో 50 స్టాళ్లు ఏర్పాటు చేసి యువతకు ఆదర్శంగా నిలిచి ఎంతో మంది నిరుద్యోగులకు చేయూతనందిస్తూ కృషి చేస్తున్న యాదగిరి సేవలను కొనియాడారు. సద్దన్నం మిల్లెట్స్ ద్వారా ఆహారం తీసుకోవడం వల్ల బిపి షుగర్లు తగ్గుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మన చద్దన్నం వ్యవస్థాపకులు యోగా మాస్టర్,ప్రకృతి విశ్లేషకులు కె . వై గిరి, కార్పొరేటర్ మల్లికార్జున్, జాతీయ ఉత్తమ ఫోటోగ్రఫీ అవార్డు గ్రహీత జర్నలిస్ట్ కంది భజరంగ్, పుల్లెంల శంకర్, మన చద్దన్నం టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నృత్య శిక్షణ సమ్మర్ క్యాంప్ ప్రారంభం

దేవరకొండ మే 5 (వార్తా వేదిక సూర్య ):-



దేవరకొండ పట్టణంలో స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు మంగళవారం రోజు సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వి టి నృత్య శిక్షణ సమ్మర్ క్యాంపు ని సభ్యులతో కలిసి ప్రారంభించినారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నృత్య శిక్షణ సమ్మర్ క్యాంపు ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కి ఎన్నో సంవత్సరాల నుండి నృత్య శిక్షణ ఇస్తున్న మాస్టర్స్ క్రాంతి మాస్టర్, రాక్ స్టార్ రమేష్ మాస్టర్, ఏడుకొండలు మాస్టర్, లావణ్య మాస్టర్, త్రివేణి మాస్టర్, జగన్ మాస్టర్, వీరితోపాటు ఎంతోమంది దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనమునందు నృత్య శిక్షణ ఇస్తూ ఎంతోమందిని జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి వరకు పోటీలలో పాల్గొనేటట్టు తయారు చేసినారు. అలాగే డి షోలో కూడా మన దేవరకొండ విద్యార్థులు పాల్గొనడం చాలా గర్వపించదగ్గ విషయం అని, వారందరికీ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. క్రీడాకారులకు కళాకారులకు కొదవలేని దేవరకొండలో ఇప్పటికీ ఇండోర్ అవుట్ డోర్ స్టేడియాలు లేకపోవడం చాలా బాధాకరం అన్నారు అభివృద్ధిలోకి రాకపోవడం ఎంతో దురదృష్టకరమని అన్నారు. ఈ యొక్క సమ్మర్ క్యాంపును విద్యార్థులు చక్కగా ఉపయోగించుకుంటారని వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు రు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, భాస్కర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, డాన్స్ మాస్టర్ ఏడుకొండలు, జమీర్, దాసరి రమేష్, వినయ్, శివ, రవి, చింటూ, రాము, అంజయ్య, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

సంప్రదించగల ఫోన్ నెంబర్ 6304629116

ఉదయం 8:30 నుండి 10:30 వరకు క్లాసులు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు



## పిఎసిఎస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీశైలం యాదవ్

దేవరకొండ మే 5 ( వార్త వేదిక సూర్య):-

నేరడుగొమ్ము మండల కేంద్రంలో ఉన్న తిమ్మాపురం సొసైటీకి పిఎసిఎస్ చైర్మన్ గా కొంగ్ర శ్రీశైలం యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల కోర్టు తీర్పు ఎలుబడిన వేలుబడిన సందర్భంగా మంగళవారం నాడు చైర్మన్ లను,డైరెక్టర్లను కొనసాగించాలని తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దుచేసి వారికి కోర్టు అనుకూలంగా తీర్పునిచ్చింది. ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించి ప్రమాణ స్వీకారం చేయాలని కోరింది. ఈ నేపథ్యంలో చైర్మన్ గా ,డైరెక్టర్లు లు బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్ కొంగ్ర శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యాన్ని సేకరించి వారికి సహకరించాలని కోరారు ఎగుమతులు,దిగుమతులు త్వరగా కావాలని వర్షాల వల్ల ఇప్పటికే రైతులు ఇబ్బంది పడుతున్నారని కాబట్టి త్వరగా ఎక్కువ లారీలు పంపాలని ఎక్కువ వరి సేకరించే ప్రాంతాలు పేర్వాల,గుంటిపల్లి దగ్గరికి లారీలు ఎక్కువ పంపించాలని కలెక్టర్ మరియు ఎమ్మెల్యే బాలునాయక్ స్పందించి ఈ సమస్యను తీర్చాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కొంగ్ర శ్రీశైలం యాదవ్,వైస్ చైర్మన్ సంకెళ్లపల్లి వీరారెడ్డి, డైరెక్టర్ లు నాగిళ్ళ బాల్ రాం,నోముల లింగమయ్య, ఏదుర్ల సత్తిరెడ్డి,కాల్య,బద్రు, రామావత్ చంద్రమౌళి,గడ్డం రమేష్ వెంకటయ్య,మాతంగి సాయిలమ్మ,పేర్వాల సర్పంచ్ టేకులపల్లి నాగేష్,సీఓ రాజు, పృధ్వి,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

మైలర్ దేవ్ పల్లి, మే 05 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని, తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేకంగా ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి పుష్పగుచ్ఛం అందజేసి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్పీకర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. తమ నివాసానికి విచ్చేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక ముఖ్య నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా సవరణ కేంద్రాలను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ - కంది శైలజ శ్రీకాంత్

సికింద్రాబాద్, మే 05(వార్త వేదిక సూర్య)



సికింద్రాబాద్ నియోజకవర్గ బౌద్ధనగర్ డివిజన్ లోని వివిధ వార్డులో చేసిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) సహాయత కేంద్రాలను మంగళవారం మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రామేశ్వర్ గౌడ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అర్హులైన ప్రతి ఒక్కరిని జాబితాలో తమ వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని పేర్కొన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, రాజేష్, సాయి యాదవ్, పాక సాయి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# వట్టినాగులపల్లి అక్రమ మైనింగ్‌పై సిటిజన్స్ కౌన్సిల్ ఆగ్రహం

### - ఉక్కుపాదం మోపాలి.. దోషులను కఠినంగా శిక్షించాలి

మైలర్ దేవ్ పల్లి, మే 05 ( వార్త వేదిక సూర్య ) :



వట్టినాగులపల్లి మరియు పరిసర ప్రాంతాల్లో నిరాటంకంగా సాగుతున్న అక్రమ మైనింగ్ వ్యవహారంపై 'ది సిటిజన్స్ కౌన్సిల్ సైబరాబాద్' తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పర్యావరణాన్ని ధ్వంసం చేస్తూ, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్న ఈ అక్రమ తవ్వకాలపై ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆ సంస్థ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ది సిటిజన్స్ కౌన్సిల్ ప్రతినిధులు మాట్లాడుతూ, హైడ్రా అధికారులు ఇటీవల చేపట్టిన చర్యలు స్వాగతించదగినవే అయినప్పటికీ, అవి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించలేకపోయాయని విమర్శించారు. అక్రమ మైనింగ్ వల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అపారమని, అదేవిధంగా ప్రభుత్వానికి అందాల్సిన సైనియరేజ్ ఆదాయం భారీగా హరించుకుపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణను అత్యంత ప్రాధాన్యతగా భావించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని వారు స్పష్టం చేశారు. అక్రమ మైనింగ్‌ను సమూలంగా నిర్మూలించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలను చేపట్టాలని ది సిటిజన్స్ కౌన్సిల్ చైర్మన్ సీతారాం ధూళిపాళ, అధ్యక్షుడు బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, కార్యదర్శి షేక్ ఆరిఫ్ మొహమ్మద్ డిమాండ్ చేశారు. అనుమతి లేని మైనింగ్ తవ్వకాలపై సమగ్రమైన దర్యాప్తు నిర్వహించాలి. అక్రమ మైనింగ్ వల్ల జరిగిన సైనియరేజ్ నష్టాన్ని రికవరీ చేయడంతో పాటు, 10 రెట్లు జరిమానా విధించాలి. నిబంధనలు అతిక్రమించి అక్రమాలకు పాల్పడిన వ్యక్తులు మరియు సంస్థలను ప్రభుత్వ కాంట్రాక్టుల నుంచి వెంటనే బ్లాక్‌లిస్ట్ చేయాలి. అక్రమ తవ్వకాలకు ఉపయోగిస్తున్న భారీ యంత్రాలను సీజ్ చేసి, భవిష్యత్తులో ఇలాంటి పనులు జరగకుండా కట్టడి చేయాలన్నారు. పర్యావరణాన్ని, ప్రజాధనాన్ని కాపాడటంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని కౌన్సిల్ ప్రతినిధులు కోరారు

# ఘనంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు

### సత్కరించిన మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్త



మైలర్ దేవ్ పల్లి, మే 05 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తొలకంటి ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాబుల్ రెడ్డి నగర్ మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్త తన బృందంతో కలిసి ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమ శ్రీనివాస్ గుప్త ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యేకు గజమాల వేసి, శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా కేక్ కట్ చేయించి, జన్మదిన వేడుకలను ఎంతో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ.. ప్రజాసేవలో నిరంతరం తపిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇలాగే మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆయన సేవలు నియోజకవర్గ ప్రజలకు మరింత విస్తృతంగా అందాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. ఈ వేడుకలో సోమ శ్రీనివాస్ గుప్తతో పాటు పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# సబితా ఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా తుల్జా భవాని అమ్మవారి దర్శనం





### -- రాష్ట్ర శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు

### - జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్

మైలర్ దేవ్ పల్లి, మే 05 ( వార్త వేదిక సూర్య ) :

మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు, మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ శాసనసభాపక్ష డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పి. సబితా ఇంద్రారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం మహారాష్ట్రలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తుల్జాపూర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుల్జా భవాని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరూ సుఖశాంతులతో, ఐశ్వర్యంతో జీవించాలని ప్రార్థించినట్లు వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేష్ మాట్లాడుతూ, సబితా ఇంద్రారెడ్డి నిరంతరం ప్రజా సేవలో నిమగ్నమై ఉంటారని, ఆమె నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గం ఎంతో అభివృద్ధి సాధించిందని కొనియాడారు. సబితా ఇంద్రారెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే, ఆమెకు తెలంగాణ చరిత్రలోని గొప్ప యోధురాలు రాణి రుద్రమదేవితో పోల్చుతూ, అదే ధైర్యసా హసాలతో ప్రస్తుత ప్రభుత్వ తీరుపై, ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని, పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) తిరిగి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టాలని దైవ ప్రార్థనలు చేసినట్లు వెంకటేష్ వెల్లడించారు. సబితా ఇంద్రారెడ్డి రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్తులో ఉప ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆయన విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, భక్తులు పాల్గొని సబితా ఇంద్రారెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## గోవధ నిషేధ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

### - పోలీసు అధికారులకు విశ్వహిందూ పరిషత్ వినతి

మైలర్ దేవ్ పల్లి, మే 05 ( వార్త వేదిక సూర్య ) :



రాష్ట్రంలో గోవధ నిషేధ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, గోవుల అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకోవాలని విశ్వహిందూ పరిషత్, గోరక్ష విభాగం (ఆర్యనగర్ జిల్లా) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని పోలీసు ఉన్నతాధికారులకు వారు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా డీసీపీ, అడిషనల్ డీసీపీ, ఏసీపీలతో పాటు అత్తాపూర్, రాజేంద్రనగర్, మైలార్దేవ్ పల్లి సీఐలను కలిసి గోరక్ష విభాగం ప్రతినిధులు పలు సమస్యలను వివరించారు. హిందువుల ఆరాధ్య దైవమైన గోవులను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగంపై ఉందని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అమల్లో ఉన్న గోవధ నిషేధ చట్టాన్ని ఎటువంటి వెసులుబాటు లేకుండా కఠినంగా అమలు చేయాలి. గోవుల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి కీలక ప్రాంతాల్లో ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలి. గోవధకు పాల్పడే వారిపై మరియు అక్రమంగా తరలించే వారిపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేయాలి. 1977 నాటి గోరక్ష చట్టాలను రాజ్యాంగబద్ధంగా తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు దీపక్ యాదవ్, గోరక్ష ప్రముఖ్ కె. శ్రీకాంత్, భజరంగ్‌దళ్ సహా కన్వీనర్ కార్తీక్, సందీప్, ఉజ్వల్, శరణ్, ప్రేమ్, నాని, సామా రాహుల్ రెడ్డి, సురెడ్డి వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దోపిడీ రహిత సమాజమే కార్ల్ మార్క్స్ ఆశయం

### కాటేదాన్‌లో ఘనంగా కార్ల్ మార్క్స్ 208వ జయంతి వేడుకలు





మైలర్ దేవ్ పల్లి, మే 05 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ చౌరస్తాలో ప్రపంచ ప్రసిద్ధ తత్వవేత్త, కమ్యూనిస్ట్ సిద్ధాంతకర్త కామ్రేడ్ కార్ల్ మార్క్స్ 208వ జయంతి వేడుకలను సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బి. వెంకటయ్య, మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టజీవుల విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు కార్ల్ మార్క్స్ అని కొనియాడారు. ప్రపంచ గతిని మార్చిన సిద్ధాంతకర్తగా, శాస్త్రీయ సోషలిజం ద్వారా దోపిడీ లేని సమాజం కోసం మార్గదర్శకత్వం వహించిన మేధావి ఆయన. శ్రామిక వర్గం తమ హక్కుల కోసం పోరాడేలా స్ఫూర్తినిచ్చిన 'అరుణతార' మార్క్స్, అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టజీవుల విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు కార్ల్ మార్క్స్ అని కొనియాడారు. ప్రపంచ గతిని మార్చినసిద్ధాంతకర్తగా, శాస్త్రీయ సోషలిజం ద్వారా దోపిడీ లేని సమాజం కోసం మార్గదర్శకత్వం వహించిన మేధావి ఆయన. శ్రామిక వర్గం తమ హక్కుల కోసం పోరాడేలా స్ఫూర్తినిచ్చిన 'అరుణతార' మార్క్స్, అని పేర్కొన్నారు.

# ప్రధాని మోదీ సభకు భారీగా తరలివద్దాం

### : బర్కల స్వప్న రెడ్డి రాజేంద్రనగర్ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు





మైలర్ దేవ్ పల్లి, మే, 05 ( వార్త వేదిక సూర్య ) :

మూడవసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీ, ఈనెల 10వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న బహిరంగ సభకు విచ్చేయనున్నారు. ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మహిళా కార్యకర్తలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాష్ట్ర కార్యాలయ సూచన మేరకు, రాజేంద్రనగర్ మహిళా మోర్చా జనరల్ సెక్రటరీ బర్కల స్వప్న రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. ఇందులో భాగంగా హైదరు గూడలోని మల్కిదాస్ హనుమాన్ దేవాలయం, నాలాంద నగర్ ఏజీ కాలనీలోని ఏనుగుల మైసమ్మ దేవాలయాలలో మహిళా మోర్చా సభ్యులు ప్రత్యేక అర్చనలు, హారతి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బర్కల స్వప్న రెడ్డి మాట్లాడుతూ, ఈనెల 10వ తేదీన పరేడ్ గ్రౌండ్‌లో జరగబోయే ప్రధాని బహిరంగ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కోరారు. నియోజక వర్గంలోని ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సులాగే వెంకటేష్, పసుపుల సందీప్ ముదిరాజ్, వనిత రెడ్డి, నాగమణి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ చారీ, కాడెం శ్రీనివాస్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంచిక: 339 వార్త వేదిక సూర్య హైదరాబాద్ బుధవారం, మే 06, 2026

# మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు



స్థానికంగా వందలాది మందికి మహా అన్నదాన కార్యక్రమాన్ని

## - కేక్ కటింగ్, మహా అన్నదాన కార్యక్రమాలతో సందడి చేసిన రాజేంద్రనగర్ కార్యకర్తలు

మైలర్ దేవ్ పల్లి, మే 05 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం రాజేంద్రనగర్ డైరీ ఫార్మ్ చౌరస్తాలో వేడుకలు ఘనంగా నిర్వహించారు . బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి మరియు యాదయ్యల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు. ఈ సందర్భంగా సబితమ్మ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం స్థానికంగా వందలాది మందికి మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మరియు యాదయ్య మాట్లాడుతూ.. కెసిఆర్ మార్గదర్శకత్వంలో 15 ఏళ్ల పాటు మంత్రిగా సేవలందించి, తెలంగాణ ఆడబిడ్డలకు సబితమ్మ ఆదర్శంగా నిలిచారు. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రిగా 'మన ఊరు-మన బడి' పథకం ద్వారా ప్రభుత్వ బడుల రూపురేఖలను మార్చిన గొప్ప ఘనత ఆమెదే. సబితమ్మ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నాముఅని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు, వార్డు కమిటీ సభ్యులు, యువజన నాయకులు వీర్లపల్లి నవీన్, సరికొండ దుర్గేష్, గిరిబాబు, నగేష్, రఘు ముదిరాజ్, ముక్రం ఖాన్, హైమద్ పటేల్, రంజన్, రాజు గౌడ్, బండ్ల నరేందర్, గౌతమ్, రాము యాదవ్, శ్రీనివాస్ గౌడ్, తనేష్ గౌడ్, సారంగపాణి, అభిరా నందన్, నారాయణస్వామి, యాదగిరి, రాకేష్, బాలు, రాజు, విజయ్, ఆకాష్, నీరజ్, అఖిల్, నాని, రెహమాన్, షబ్బీర్, ఇబ్రహీం, నవదీప్, అనుదీప్ రెడ్డి, అశ్వక్, జిఎం ఖాన్, సందీప్, శివకుమార్, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## సేవా కార్యక్రమాలతో సబితమ్మ జన్మదిన వేడుకలు: నిలోఫర్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ

మైలర్ దేవ్ పల్లి, మే 05 ( వార్త వేదిక సూర్య ) :



ప్రజా సేవలో అలుపెరుగని పోరాట యోధురాలు, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్, మైలార్దేవ్‌పల్లి డివిజన్లలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా, సమాజహిత కార్యక్రమాలతో సార్ధకం చేసుకున్నారు. కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, మైలార్దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రిని సందర్శించారు. అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఆసుపత్రిలోని చిన్నారులకు, రోగులకు పంపిణీ చేసిన ఈ సహాయం ఎంతో ఉపశమనాన్ని ఇచ్చింది. ఇదే సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. ప్రజల మధ్యే ఉండి సేవ చేయాలి అనే సబితమ్మ ఆశయాలను నిజం చేస్తూ, తాము ఈ కార్యక్రమాలను చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ, సబితా ఇంద్రారెడ్డి గారు పేద, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, అందుకే ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. రాజకీయంగా ఎదురవుతున్న సవాళ్లపై స్పందిస్తూ, బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెడుతున్నా, సబితమ్మ మనందరికీ కొండంత అండగా ఉంటూ ధైర్యాన్ని నూరిపోస్తున్నారు అని పేర్కొన్నారు. సబితా ఇంద్రారెడ్డి ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డి. రమేష్ ముదిరాజ్, రాజేష్ యాదవ్, రాము యాదవ్, కొంపల్లి జగదీష్, బాల్‌రాజ్ యాదవ్, రామకృష్ణ, చిన్నం ప్రవీణ్ కుమార్, నరేష్, శేఖర్, బొడ్డు సాయి కుమార్, సరిత మహేష్, మల్లేష్, గోపాల్ నాయక్, అనిల్, ప్రదీప్, నాని, అశోక్ కుమార్, రిషి, సాయి, గిర్ని రాజు తదితరులతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏర్వ సత్యనారాయణ

మైలర్ దేవ్ పల్లి, మే 05 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారికి ఆయన నివాసంలో తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ ప్రత్యేకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజలకు మరింత సేవలందించే దిశగా ఆయన ప్రస్థానం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ప్రధాని మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలి: తోకల శ్రీనివాస్ రెడ్డి





మైలర్ దేవ్ పల్లి, మే 05 ( వార్త వేదిక సూర్య ) :

ఈ నెల 10న హైదరాబాద్‌లో జరగనున్న దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభను జయప్రదం చేయాలని భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి కాలనీలో బీజేపీ ఆధ్వర్యంలో వాల్ రైటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, కార్యక్రమ ఇన్‌చార్జి వర్ధన్ రెడ్డి పాల్గొని సభకు సంబంధించిన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అనంతరం కాటేదాన్‌లోని బీజేపీ డివిజన్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తోకల శ్రీనివాస్ రెడ్డి, వర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 10వ తేదీన జరగనున్న మోదీ బహిరంగ సభను 'జనాగ్రహ సభ'గా మలచాలి. కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లును వ్యతిరేకించిన తీరును మహిళల్లోకి, ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి అని దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేలా కార్యాచరణ రూపొందించాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రావుల భాస్కర్, సంతోష్ గౌడ్, తలారి చిన్న, శ్రీకాంత్ రెడ్డి, సిహెచ్ వెంకటరమణ, నవారు మురళీధర్ రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఉడత లక్ష్మి, కె. బాబు, జయంతి, చింటూ రెడ్డి, రామారావు, రమేష్ రెడ్డి, రాజు స్వామి, జి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాపోలు సత్తయ్య

మైలర్ దేవ్ పల్లి, మే 05 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ కి ఆయన జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాపోలు సత్తయ్య ఘనంగా శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాపోలు సత్తయ్య నేరుగా ఎమ్మెల్యేను కలిసి, పుష్పగుచ్చం అందజేసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉంటూ, నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.

## శానిటేషన్ సిబ్బంది పనితీరును పరిశీలించిన మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, మే 05(వార్త వేదిక సూర్య)



మేడిబావి రామాలయం ఆలయ ప్రాంతంలో శానిటేషన్ సిబ్బంది పనిచేస్తుంటే మాజీ కార్పొరేటర్ డా. సామల హేమ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా అక్కడి పరిశుభ్రత పనులను ఆమె సమీక్షించి, సిబ్బంది పనితీరును పరిశీలించారు. అన్ని ప్రాంతంలో శుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. చెత్తను సమయానికి తొలగించడం, కాలువలు ఎక్కడా మూసుకుపోకుండా చూసుకోవడం వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆమె ఆదేశాలు జారీ చేశారు. శానిటేషన్ సిబ్బంది కృషిని అభినందిస్తూ, వారు సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన సాధనాలు, రక్షణ పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను కోరారు. ప్రజలు కూడా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, పరిశుభ్రతకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఆలయ పరిసరాలు ఎల్లప్పుడూ స్వచ్ఛంగా ఉండేలా అందరూ కలిసి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డిఈ నాగమణి, సూపర్వైజర్, జవాన్లు తదితరులు పాల్గొన్నారు

## నార్సింగ్‌లో ఘనంగా సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



### - బీఆర్ఎస్ శ్రేణుల సందడి

మైలర్ దేవ్ పల్లి, మే 05 ( వార్త వేదిక సూర్య ) :

నార్సింగ్ మున్సిపల్ పరిధిలో మాజీ మంత్రి పి . సబితా ఇంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు . నార్సింగ్ బీఆర్ఎస్ కార్యాలయం ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించేలా అలంకరించగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నార్సింగ్ సర్కిల్ అధ్యక్షుడు కే. విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కలిసి కేక్ కట్ చేసి సబితమ్మకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం సబితా ఇంద్రారెడ్డి చేసిన కృషి అమోఘమని కొనియాడారు. ప్రజల పట్ల ఆమెకు ఉన్న నిబద్ధత, సేవా భావం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఆమె దీర్ఘాయుష్షుతో ఆరోగ్యంగా ఉండి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. మహిళా విభాగం సభ్యులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మహిళా అధ్యక్షురాలు అనీషా బేగం నాయకత్వంలో సల్మా బేగం, ఫరీదా బేగం, సల్మా ఉనిసా బేగం, షబానా బేగం తదితరులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను మరింత ఉత్సవంగా మార్చారు.

సంచిక: 339 వార్త వేదిక సూర్య హైదరాబాద్ బుధవారం, మే 06, 2026

# రాజేంద్రనగర్‌లో ఘనంగా 'చేవెళ్ల చెల్లెమ్మ' జన్మదిన వేడుకలు





మైలర్ దేవ్ పల్లి, మే 05 ( వార్త వేదిక సూర్య )

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బండ్లగూడ అంబేద్కర్ చౌరస్తాలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రావులకోళ్ల నాగరాజు మాట్లాడుతూ.. సబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు. పేద ప్రజలకు అండగా ఉంటూ, ప్రజా సేవలో అంకిత భావంతో పనిచేస్తున్న ఆమె 'చేవెళ్ల చెల్లెమ్మ'గా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు" అని కొనియాడారు. సర్కిల్ కార్యనిర్వాహక అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ వి. రాముడు యాదవ్ మాట్లాడుతూ.. సబితా ఇంద్రారెడ్డి గారి నాయకత్వ పటిమ, ప్రజల పట్ల ఆమెకు ఉన్న మమకారం పార్టీ కార్యకర్తలకు నిరంతరం స్ఫూర్తినిస్తుందని తెలిపారు. ఆమె మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో గంగాని రవికుమార్, శాంతి కుమార్, పెంటయ్య యాదవ్, సుధాకర్ గౌడ్, మహమ్మద్ ఇస్మాయిల్, ఉదయ్ గౌడ్ తదితరులతో పాటు భారీ సంఖ్యలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రేవంత్ ప్రభుత్వం ముమ్మాటికి రైతు హంతక ప్రభుత్వమే : మాజీ మంత్రి హరీష్‌రావు

వార్త వేదిక సూర్య )

రాష్ట్రవ్యాప్తంగా యూరియా అమ్మకాలపై బ్యాన్ విధించడం దిక్కుమాలిన చర్య అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు మండిపడ్డారు.

చరిత్రలో ఎన్నడూ ఇలాంటి నిషేధం విధించిన దాఖలాలు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే యూరియా అమ్మకాలపై నిషేధం మొదలైందన్నారు. యూరియా అమ్మకాలు నిలిపి వేస్తూ మౌఖిక ఆదేశాలు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా అమ్మకాలపై అనధికార బ్యాన్ ఎందుకు పెట్టారో ప్రభుత్వం చెప్పాలని నిలదీశారు. స్టాక్ ఉన్నా.. డీలర్లు, అగ్రో సెంటర్లు, సొసైటీల్లో రైతులకు యూరియా ఎందుకు ఇవ్వడం లేదు, యూరియా కోసం రైతులు తిరుగుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. యూరియా అమ్మకాలు నిలిపివేయడంతో చెరకు, పండ్ల తోటలు, కూరగాయలు పండించే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటుంటే ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాల్సింది పోయి, ఎరువుల కష్టాలను మరింత ఎక్కువ చేసేలా రూపొందించిన యాప్ రైతుల పాలిట శాపంగామారిందన్నారు. మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్లు ఇప్పుడు ఏకంగా యూరియా అమ్మకాలపై బ్యాన్ విధించడం దుర్మార్గం అన్నారు.

**రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నఅనధికారిక బ్యాన్..**



ఒకవైపు పెరిగిన ఎరువుల ధరలు, మరోవైపు యూరియాపై ప్రభుత్వ అనధికారిక బ్యాన్ రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. యూరియా సరఫరాపై దృష్టి సారించడం మానేసి, యూరియా వినియోగం తగ్గించాలంటూ రైతులకు చెప్పడం, డబ్బులు వెచ్చించి ప్రచారం చేయడం హాస్యాస్పదం అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో దారుణంగా విఫలమైన రాష్ట్ర ప్రభుత్వ తీరు వల్ల ఒకవైపు రైతులు తీవ్ర ఆందోళనలో ఉంటే ప్రభుత్వం వారోత్సవాలు నిర్వహిస్తుండటం వారిని అవమానించడమే అన్నారు. రైతు బంధు ఇవ్వడంలో ఫెయిల్, బోనస్ చెల్లించడంలో ఫెయిల్, పంట బీమా పథకం అమలులో ఫెయిల్,రుణమాఫీ చేయడంలో ఫెయిల్ యూరియా సరఫరాలో ఫెయిల్,పంట కొనుగోళ్లు చేయడంలో ఫెయిల్,కొన్న పంటకు బోనస్ పైసలు ఇవ్వడంలో ఫెయిల్, వైఫ్యల్యాలను కవర్ చేసుకోవడానికి వారోత్సవాల పేరిట డ్రామా చేసి నంత మాత్రాన రైతుల ఉసురు తీసుకుంటున్న పా పం రేవంత్ రెడ్డికి తగలకుండా పోదన్నారు. రైతు డిక్లరేషన్ పేరిట నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చడం లో అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. రైతులు నిలదీతకు బయపడి అధికారులు రైతు వేదికల నుంచి పారి పోయే పరిస్థితి రావడం మీ పాలనా వైఫల్యానికి నిదర్శనం అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయా ంలో వలే నిరంతరం యూరియా అమ్మకాలు కొనసాగించాలని, అనధికారిక బ్యాన్ ను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే ఇంత గోస పడతామని అనుకోలేదు.. రైతు ఆవేదన



తొర్రూరు ( వార్త వేదిక సూర్య )

తొర్రూరు మార్కెట్‌లో రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. సదరు రైతు మీడియాతో మాట్లాడుతూ.. మొక్కజొన్న, వడ్లు కోసి 30 రోజులవుతుంది. రోజూ తిరుగుడైతుంది.. చైర్మన్ సరిగ్గా లేడు. ఇక్కడ ట్యాప్ సరిగ్గా లేదు. అంత శుభ్రంగా లేదని రోజూ తిరుగుడు పెట్రోల్ బొక్క. రోజూ పొద్దు మాపున 5 కిలో మీటర్ల నుంచి వచ్చుడు.. పోవుడు అవుతుందన్నాడు..

పరగడుపున ఇక్కడ కూర్చొని టిఫిన్లు, నీళ్లను కూడా కొనుక్కోవాల్సి వస్తుంది.. టిఫిన్ కొనుక్కునుడు.. మధ్యాహ్నం అన్నం కొనుక్కొచ్చుకునుడు. కాంగ్రెస్ వచ్చినంక మా పరిస్థితి గోరంగ ఉంది.. వడ్లు పోసి 15 రోజులైంది. ఆ వడ్లు అట్లనే తడుస్తున్నయ్. నాకు 5 ఎకరాలున్నయ్. రైతు భరోసా అన్నరు.. అదేమీ లేదు. ఎకరానికి రైతు భరోసా వేసి మిగిలినవి వేయ్యనే లేదన్నాడు.

కాంగ్రెస్ వచ్చినప్పటి నుండి రైతుల పరిస్థితి ఘోరంగా మారింది. నెల రోజుల నుండి మొక్కలు, వడ్లు మార్కెట్‌లోనే ఉన్నాయి.. ఇప్పటికి ప్రభుత్వం కొనట్లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. వర్షం పడితే పంట పాడైపోతుందని భయం భయంగా బ్రతుకుతున్నాం. రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఉ న్నట్లు ఉంటది అనుకోని ఓటేశాం.. కానీ కాంగ్రెస్‌కు ఓటేస్తే ఇంత గోస పడతామని అనుకోలేదన్నాడు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసే కంటే చెప్పుతో కొట్టుకోవడం నయమని అన్నాడు.



## మోండా డివిజన్లో బిజేపి పార్టీ శ్రేణులు సంబరాలు

సికింద్రాబాద్, మే 05(వార్త వేదిక సూర్య)

భారతీయ జనతా పార్టీ(బిజెపి) మూడు రాష్ట్రాల్లో ఘన విజయం సాధించిన నేపథ్యంలో కుమ్మరిగూడ ముత్యాలమ్మ ఆలయం నుండి బైక్ ర్యాలీ మొదలుకొని మోండా మార్కెట్, పాట్ మార్కెట్, రెజిమెంట్ బజార్, అంబేద్కర్ నగర్, ఈస్ట్ మారేడ్పల్లి, వెస్ట్ మరేడ్పల్లి డబల్ బెడ్ రూం వరకు ర్యాలి ను కొనసాగించారు. అనంతరం డివిజన్లో పాదయాత్ర చేస్తూ స్వీట్లు పార్టీ శ్రేణులకు స్వీట్లు తినిపిస్తూ విజయోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ మాట్లాడుతూ... తెలంగాణ 2029 ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్, జనరల్ సెక్రెటరీలు సుభాష్, నరేందర్, రమేష్, మహిళ అధ్యక్షురాలు భాగ్య, సంగీత తదితరులు పాల్గొన్నారు

## మైలార్ దేవ్పల్లిలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన సంబరాలు

మైలర్ దేవ్ పల్లి, మే 05 ( వార్త వేదిక సూర్య ) :





రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తొలకంటి ప్రకాష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మైలార్ దేవ్పల్లి లోని ఆయన నివాసంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆయనకు ఆయురారోగ్యాలతో పాటు ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, కాశీగారి యాదగిరి, క్రైరం కొండా శ్రీనివాస్, పున్న కృష్ణయ్య, దొంత రాజు, యంజాల మహేష్ రాజ్, బిర్రు రాధాకృష్ణ, ఒగ్గు జనార్దన్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యే గారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలస్యం.. అమృతం.. విషం!

కొబ్బరి నీళ్లు.. ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన పానీయం. వేసవిలో తక్షణ శక్తిని అందిస్తూ, డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడే దివ్యౌషధం. అయితే, తెలియక చేసే కొన్ని పొరపాట్లు.. అమృతంలాంటి కొబ్బరినీళ్లను విషతుల్యంగా మార్చేస్తాయి. అలా కాకుండా ఉ ండాలంటే.. కొన్ని జాగ్రత్తలు పాటించాలి.

కొబ్బరి నీళ్లను తీసిన వెంటనే తాగాలి. అప్పుడే అందులోని పూర్తిస్థాయి పోషకాలు శరీరానికి అందుతాయి. ఇక గాలి తగిలిన వెంటనే పోషకాలు కోల్పోవడం మొదలవుతుంది. బొండాంలోని నీళ్లు గాలిలోని ఆక్సిజన్‌తో రసాయన చర్య జరుపుతాయి. నీళ్లలో ఉండే ఎంజైమ్‌లు.. ఆక్సీకరణ చెంది, రుచితోపాటు రంగు కూడా మారిపోతాయి.

బొండాం నుంచి నీటిని తీసిన తర్వాత.. గది ఉష్ణోగ్రత వద్ద 2-3 గంటల కంటే ఎక్కువసేపు ఉంచొద్దు. ఎందుకంటే, అవి త్వరగా పులిసిపోతాయి. అదే గాజు సీసాలో పోసి రిఫ్రిజిరేటర్‌లో ఉంచితే.. 24 గంటల వరకూ నిల్వ ఉంటాయి. అయితే, రుచిని మాత్రం కోల్పోతాయి.



## రాత్రిపూట తరచూ చెమటలు పడుతున్నాయా.. అయితే జాగ్రత్తగా ఉండాల్సిందే..

రాత్రిపూట చెమటలు పట్టడం సాధారణంగా వేడి వాతావరణం లేదా దుప్పట్లు ఎక్కువగా కప్పుకోవడం వల్ల జరిగేదిగా భావిస్తారు. కానీ గది చల్లగా ఉన్నప్పటికీ నిద్రలో పూర్తిగా చెమటలు పట్టి మేల్కొనడం ఒక అనారోగ్య సంకేతంగా పరిగణించాలి. ఈ పరిస్థితిని నైట్ స్వెట్స్ అంటారు. ఇది నిద్రను భంగం చేసి మరుసటి రోజు అలసటను కలిగించడమే కాకుండా, శరీరంలో ఏదో లోపం జరుగుతోందని సూచిస్తుంది. సాధారణ కారణాలైన మసాలా ఆహారం, గట్టి దుప్పట్లు వంటి వాటి వల్ల కూడా కొన్నిసార్లు చెమటలు పడతాయి. అయితే ఇది తరచూ కొనసాగితే మాత్రం దీని వెనుక ఇన్ఫెక్షన్లు, హార్మోన్ల మార్పులు లేదా ఒత్తిడి వంటి కారణాలు ఉండే అవకాశముంది. ఈ లక్షణాన్ని అర్థం చేసుకోవడం ద్వారా సమయానికి చికిత్స తీసుకోవచ్చు.

**ఇన్‌ఫెక్షన్లు, హార్మోన్ల సమస్యలు..**

ఇన్ఫెక్షన్లు రాత్రిపూట చెమటలకు ప్రధాన కారణాలలో ఒకటి. శరీరం బ్యాక్టీరియా లేదా వైరస్‌లను ఎదుర్కొనే సమయంలో ఉష్ణోగ్రత పెంచుతుంది. ముఖ్యంగా ట్యూబర్క్యులోసిస్ (టీబీ) ఉన్నవారిలో రాత్రి చెమటలు, దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అదేవిధంగా హెచ్ఐవీ, హృదయ వాల్వ్ ఇన్ఫెక్షన్, ఎముకల ఇన్ఫెక్షన్, ఫంగల్ ఇన్ఫెక్షన్లు కూడా ఈ సమస్యకు కారణం అవుతాయి. మహిళల్లో హార్మోన్ల మార్పులు కూడా నైట్ స్వెట్స్‌కు కారణమవుతాయి. ముఖ్యంగా మెనోపాజ్ సమయంలో ఈస్ట్రోజెన్ స్థాయిలు తగ్గడం వల్ల హాట్ ఫ్లాషెస్ ఏర్పడి రాత్రిపూట చెమటలు వస్తాయి. ఇవి కొద్ది నిమిషాల పాటు కొనసాగినా ప్రతిరోజూ రావడం వల్ల నిద్రలో అంతరాయం కలుగుతుంది. గర్భధారణ లేదా పీరియడ్స్‌కు ముందు కూడా ఇలాంటి మార్పులు కనిపిస్తాయి. కొన్ని రకాల క్యాన్సర్లు కూడా రాత్రి చెమటలకు కారణమవుతాయి. ముఖ్యంగా లింఫోమా, ల్యూకేమియా వంటి వ్యాధుల్లో చెమటలు పట్టడం, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కలిసి కనిపిస్తాయి.

**థైరాయిడ్ ఉన్నవారిలో..**

లింఫ్ నోడ్స్ వాపులకు గురవడం లేదా ఎక్కువ అలసట ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించడం అవసరం. హైపర్‌థైరాయిడిజం అనే థైరాయిడ్ సమస్యలో శరీరంలో మెటబాలిజం వేగంగా జరుగుతుంది. దీనివల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి రాత్రిపూట కూడా చెమటలు పడతాయి. గుండె వేగంగా కొట్టుకోవడం, బరువు తగ్గడం, ఆందోళన వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. అలాగే మానసిక ఒత్తిడి, ఆందోళన కూడా ఈ సమస్యకు కారణం అవుతాయి. స్ట్రెస్ ఎక్కువగా ఉన్నప్పుడు శరీరం ఫైట్ ఆర్ ఫ్లైట్ ప్రతిస్పందనలోకి వెళ్లి అడ్రినలిన్ ను విడుదల చేస్తుంది. ఇది చెమటలను పెంచి రాత్రిపూట నిద్రలో కూడా ప్రభావం చూపుతుంది. దీని వల్ల నిద్రలేమి సమస్య మరింత పెరుగుతుంది.

**డయాబెటిస్ ఉంటే..**

డయాబెటిస్ ఉన్నవారిలో రాత్రిపూట రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గిపోవడం (హైపోగ్లైసీమియా) వల్ల చెమటలు పడతాయి. దీంతో పాటు వణుకు, తలనొప్పి, గందరగోళం వంటి లక్షణాలు కనిపిస్తాయి. నిద్రకు ముందు తేలికపాటి ఆహారం తీసుకోవడం ద్వారా ఈ సమస్యను కొంతవరకు నియంత్రించవచ్చు. అలాగే జీఈఆర్డీ (+జు=ణ) లేదా స్లీప్ అప్నియా వంటి సమస్యలు కూడా రాత్రిపూట చెమటలకు కారణమవుతాయి. ఆమ్లం గొంతులోకి రావడం లేదా శ్వాస ఆగిపోవడం వల్ల శరీరం ఒత్తిడికి లోనై చెమటలు వస్తాయి. ఇవి గురక, నిద్రలో అంతరాయం వంటి లక్షణాలతో కనిపిస్తాయి. రాత్రిపూట చెమటలు అప్పుడప్పుడు రావడం సాధారణమే అయినా, ఇది నిరంతరం కొనసాగితే నిర్లక్ష్యం చేయకూడదు. సరైన కారణాన్ని గుర్తించి అవసరమైతే వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందుగానే గుర్తించి చికిత్స పొందడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు




**మోత్కూరు, మే 05 ( వార్త వేదిక సూర్య ):** మండలంలోని పాలడుగు సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన అంతటి భగవంత్ బారాస మద్దతుతో గెలిచారని ఆ గ్రామ శాఖ అధ్యక్షులు మరిపల్లి చంద్రయ్య తెలిపారు.మంగళవారం ఆయన పాలడుగు గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ లో జరిగిన ఈ ఎన్నికల్లో గ్రామ ప్రజలందరికీ సౌమ్యుడిగా ఉంటున్న భగవంతుకు బారాస పక్షాన తమ కుమారుడు మర్రిపల్లి శేఖర్ పోటీ సిద్ధమై మధ్యలోనే భగవంతుకు సంపూర్ణ మద్దతు తెలపడంతో 168 మెజారిటీతో భగవంత్ గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇవ్వగ టిక్కెటు ఇవ్వకుండా మోసం చేసిన పార్టీలోనే మళ్లీ భగవంతు చేరడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. రానున్న ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ కు బారాస గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆయన వెంట బారాస గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కొంపల్లి అంజయ్య, స్థానిక నాయకులు బోడిగే మల్లేష్, కొంపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి ఆకాంక్షతో డైరెక్టర్లకు సమాచారం ఇవ్వకుండా చైర్మెన్ బాధ్యతల స్వీకరణ



**మోత్కూరు, మే 05 ( వార్తా వేదిక సూర్య):** కో ఆపరేటివ్ సొసైటీలను రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసి ఎన్నికలకు వెళ్లే ధైర్యం లేక నామిటేటెడ్ రూపంలో రైతులకు సంబంధం లేకుండా పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి కోర్టు మెట్టికాయలు వేసి కొత్త కమిటీలు ఏర్పాట అయ్యేంతవరకు పాత కమిటీలను కొనసాగించాలని ఆదేశించడంతో అధికార పార్టీకి చెందిన కొంతమంది, పిఏసిఎస్ అధికారులు పూర్తిగా పాలకవర్గానికి సమాచార ఇవ్వకుండానే పదవి ఆకాంక్షతో చైర్మన్ పదవి బాధ్యతలు ఎలా చేపడతారని పిఏసిఎస్ డైరెక్టర్లు సామ పద్మా రెడ్డి పురుగుల మల్లయ్య ప్రశ్నించారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పదులపై ఉన్న తొందర ధాన్యం కోసి మార్కెట్ యాడ్ లలో నెలల తరబడి కుప్పలు కుప్పలుగా అటువైపు ఎందుకు కన్నెత్తి చూడటం లేదని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించిన ధాన్యాన్ని ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే కొనుగోళ్లను ముమ్మరంగా చేసి ఆదుకోవాలన్నారు.

# అదుపుతప్పిన బైక్ వృద్ధుడికి తీవ్ర గాయాలు



**మోత్కూరు: మే 05 ,(వార్త వేదిక సూర్య :).** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బైక్ అదుపుతప్పిన ఈ ప్రమాదంలో ఓ వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డారు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మున్సిపాలిటీకి చెందిన పల్లపు యాదగిరి (65) తన టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై భువనగిరి రోడ్డు నుంచి అంబేద్కర్ చౌరస్తా వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో అకస్మాత్తుగా వాహనం ఎక్సిలేటర్ పట్టుకోవడంతో ఒక్కసారిగా వాహనం అదుపు తప్పింది.నియంత్రణ కోల్పోయిన వాహనం అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో అన్నేపువాడకు వెళ్లే మార్గంలో పక్కనే ఉన్న గోడను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు యాదగిరి కాలు, చేతులు, తలకు తీవ్రహగాయాలు కావడంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. రోడ్డుపై పడివున్న అతన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అంబులెన్స్ సిబ్బంది తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని, బాధితుడికి ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# అడ్వకేట్ పై దాడి కేసులో పోలీసుల పురోగతి

**- నలుగురు వ్యక్తుల రిమాండ్**




**కోరుట్ల, మే 05: ( వార్త వేదిక సూర్య ):** కోరుట్ల పట్టణంలో గత నెల ఏప్రిల్ 24వ తేదీన అర్ధరాత్రి జరిగిన అడ్వకేట్ గంగుల సత్యార్థ ప్రకాష్ పై దాడి కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. బాధితుని పై గుర్తుతెలియని దుండగులు దాడి చేసిన ఘటనపై న కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అందులో భాగంగా మంగళవారం రోజున దాడికి సంబంధించిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని సంబంధిత కోర్టులో హాజరుపరిచి, 14 రోజుల రిమాండ్ జైలుకు తరలించారు.రిమాండ్ కు పంపిన వారిలో ఖైరీ లత, అరికొప్పుల శేఖర్, మాగాని మహేందర్, కుంచపు వెంకటేష్ అలియాస్ ధ్యని. ఈ కేసుకు సంబంధించి మరో ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారని. వారిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు కొనసాగిస్తామని ఎస్సై చిరంజీవి పేర్కొన్నారు,

# చేనేత రుణమాఫీలో అక్రమంగా డబ్బులు తీసుకుంటున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



**మోత్కూరు, మే 05 ( వార్త వేదిక సూర్య ):** చేనేత కార్మికులకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రుణమాఫీ విషయంలో తమ చేనేత కార్మికుల సంఘంలో పనిచేసే కొంతమంది వ్యక్తులు తమ వల్లనే ఈ రుణమాఫీ అయ్యిందని అక్రమంగా బాధితుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పోచం బిక్షపతి ఆరోపి ంచారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలో పట్టణ పద్మశాలి సంఘం సమావేశం బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షతన వహించిన బిక్షపతి మాట్లాడుతూ ఇటీవల అకాల మరణించిన నేత కార్మికుని. నేతన్న బీమా క్రింద మంజూరైన మంజూరైన 5 లక్షల రూపాయల విషయంలో చేనేత కార్మిక సంఘంలో చేనేత సంఘంలో పనిచేసే కొంతమంది వ్యక్తులు బాదిత కుటుంబ సభ్యుల నుంచి 40 వేల రూపాయలు అక్రమంగా వసూలు చేశారని అన్నారు. అదేవిధంగా లక్ష రూపాయల రుణమాఫీ పొందిన లబ్ధిదారుల నుంచి 6000 రూపాయలు, 50,000 రుణమాఫీ పొందిన లబ్ధిదారుల నుంచి 3000 రూపాయలు, పథకం త్రిఫ్ట పథకం క్రింద ప్రతి కార్మికుల వద్ద నుండి 50 నుంచి 100 రూపాయలు ప్రతి నెల అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, అలా ఇవ్వని పక్షంలో కార్మికులను అసభ్య పదజాలంతో దూషిస్తూ బెదిరిస్తున్నారని ఆరోపించారు. మోత్కూరు చేనేత సహకార సంఘంలో అనేకమంది అర్హులైన చేనేత కార్మికులు ఇప్పటికీ సభ్యత్వం లేదని, దీనివలన కొంతమంది సంఘం కార్యకలాపాలలో పాల్గొనే అవకాశం కోల్పోవడంతో పాటు ప్రధానంగా చేనేత ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోలేక త్రీవ అన్యాయనికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మిక సభ్యత్వం కోసం కొంతమంది 30,40 సంవత్సరాల నుంచి సభ్యత్వం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. కుల సంఘంలో పని చేసు కుంటూ కొంతమంది ఆదిపత్యాన్ని కొన సాగించే ఒదుకు తమ కుటుంబ సభ్యులు, బంధువులు, పరిచయ వర్గానికి సభ్యత్వం కేటాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తద్వారా ఎన్నికల సమయంలో వారి వర్గానికి చెందిన వ్యక్తులే గెలుస్తున్నారని తెలిపారు. సభ్యత్వ ప్రక్రియ పూర్తయిన తర్వాత సంఘం ఎన్నికలు నిర్వహిం చాలని, కుటుంబంలో అర్హులై న వ్యక్తికి వారస త్వ సభ్యత్వం ఇవ్వాలని, చేనేత కార్మికులందరికీ గుర్తింపు కార్డులు జారీచేయా లని, కుటుంబ సభ్యులందరికీ ఫ్యామిలీ కార్డులు జారీ చేసి కచ్చితంగా గణాం కాలు నమోదు చేయాలని, చేనేత కార్మికుల ందరికీ ఆరోగ్య భీమా కార్డులు అందించాలని ఆకాల మరణిం చిన ప్రతి చేనేత కార్మికునికి 5 లక్షల బీమా పరిహారం తక్షణమే అందించా లని,అర్హులైన చేనేత కార్మికులకు తక్షణమే పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత రుణమాఫీ పొ ందిన లబ్ధిదారుల నుంచి అక్రమంగా వసూలు చేసిన చేనేత కార్మికులపై తక్షణమే జిల్లా కలెక్టర్ చర్య లు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో పట్ట ణ పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల నారా యణ, ప్రధాన కార్యదర్శి జిల్లా రవీంద ర్,కోశాధికారి గుర్రం అంబదాసు, సహాయ కార్యదర్శి పోచం శ్రీను, ప్రచార కార్యదర్శులు పగడాల లక్ష్మినర్సు, మహేశ్వరం శ్రీను, డైరెక్టర్లు చిట్టిప్రోలు శంభు లింగం, మహేశ్వరం హనుమంతు పాల్గొన్నారు.

# సిరిపురం దోమలపల్లి నరసింహా కుటుంబానికి బాసటగా నిలిచిన సిపిఎం గ్రామ శాఖ

**- 50 వేల రూపాయల చెక్కును అందజేసిన పార్టీ నాయకత్వం**



**రామన్నపేట,మే 5, (వార్త వేదిక సూర్య):** సిరిపురం సిపిఎం గ్రామ నాయకుడు దోమలపల్లి నర్సింహా ఇటీవల అనారోగ్యంతో మరణించగా సీపీఎం గ్రామ శాఖ బాసటగా నిలవడం జరిగింది. నరసింహా కుటుంబ సభ్యులకు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి నాయకత్వం చేతుల మీదుగా 50వేల రూపాయలు నరసింహా భార్య పేరున ఫిక్సడ్ డిపాజిట్ చేసి చెక్కును అందించటం జరిగింది.తను మరణించిన రోజు అంత్యక్రియలు మొత్తం పార్టీ గ్రామ శాఖ పెట్టడం జరిగింది.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ దోమలపల్లి నరసింహా పార్టీ ప్రజాసంఘాల ఉద్యమంలో కీలక భూమిక పోషించాడని ప్రజల పక్షాన నిరంతరం తాపత్రేయపడేవాడని కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బల్గూరి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, మాజీ సర్పంచ్ మిరియాల భాస్కర్ నాయకులు కూనూరు వెంకటేశం, మోటే స్వామి, కూనూరు గణేష్, బైరెడ్డి మధుసూదన్ రెడ్డి, సిల్వేరు రాజు, మార్త భూపాల్ రెడ్డి మరియు దోమలపల్లి నర్సింహా కుటుంబ సభ్యులు దోమల పెల్లి మల్లేశం, లక్ష్మణ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వరద కాలువ జనరేటర్, ఇరిగేషన్ కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూరు

**> మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల, మే 5 ( వార్తా వేదిక సూర్య ) :** కోరుట్ల అసెంబ్లీ నియోజక వర్గం గుండా ప్రవహించే శ్రీరాంసాగర్ వరద కాలువ గేట్ల అత్యవసర నిర్మాణానికి డీజిల్, జనరేటర్ కు రూ. 49 లక్షలు, మెట్ పల్లి ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయ నిర్మాణం కోసం రూ.92 లక్షలు నిధులు తెలంగాణ రాష్ట్ర భారీ మధ్యతరహానీటి పారుదల మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి మంజూరు చేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ఈ మేరకు స్థానిక విలేకరులతో మంగళవారం జువ్వాడి కృష్ణారావు టెలిఫోన్ లో మాట్లాడుతూ కోరుట్ల అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ప్రతిపాదన మే-రకు తెలంగాణ రాష్ట్ర భారీ మధ్యతరహానీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి ఈ నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈ నిధులతో ఇరిగేషన్ కార్యాలయ నిర్మాణం, జనరేటర్ కొనుగోలు పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర భారీ మధ్యతరహానీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం తూకాలలో మిలర్ల మోసాన్ని అరికట్టాలి

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి డిమాండ్**



**మోత్కూరు, మే 05( వార్త వేదిక సూర్య ),:** స్థానిక వ్యవసాయ మార్కెట్ లో ఉన్న దాన్యాన్ని యుద్ధ ప్రతిపాదికన కొనుగోలు చేసి, లారీలు గన్ని బ్యాగుల కొరతలేకుండా చూడాలని, తూకంలో మిలర్ల మోసాన్ని అరికట్టాలని, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మోత్కూరు మార్కెట్ లో ఉన్న దాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అరుగాలం కష్టపడి దాన్యం పండించిన రైతులకు కొనుగోలు కేంద్రాలలో కూడా అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. మ్యాచర్ వచ్చిన దాన్యాన్ని పంపడానికి లారీలు లేవనే సాకుతో రోజుల తరబడి కొనుగోలు కేంద్రాలలో రైతులు పడిగాపులు పడుతున్న పరిస్థితి వచ్చిందన్నారు. మిల్లర్ల దగ్గరికి వచ్చిన దాన్యాన్ని క్వింటాలుకు 3,4 కేజీల తరుగు తీస్తున్నారని ఆయా మిల్లు యజమానులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధాన్యం ఆలస్యంపై రైతులు అధికారులను ప్రశ్నిస్తే తాలుందని నూక అవుతున్నాయని, రకరకాల కారణాలతో రైతులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం పట్టే యంత్రాలు కూడా సరిగా లేవని, రైతులకు మజ్జిగ, ఓవారిస్ ప్యాకెట్లు ఇవ్వడం లేదని, కనీస వసతులు కల్పించడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని దాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి, కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి రాచకొండ రాములమ్మ, పట్టణ కమిటీ సభ్యులు మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహా,టీ రమేష్, అవిశెట్టి రేణుక, జ్యోతి,దేవసరి రవి, కొణతం నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ హాలిడేస్‌లో స్విమ్మింగ్ ఫుల్‌లో పిల్లల సందడి

**- రాష్ట్ర జై గౌడ్ ఉద్యమ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్**



**గుండాల వార్తవేదిక సూర్య మే 05** మంగళవారం : ఈ సందర్భంగా జై గౌడ్ నాయకులు దంతురి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడు తూ ఆనందం, ఆరోగ్యం రెండూ కలి సిన సమయం సమ్మర్ హాలిడేస్ అంటే పిల్లలకి సర దా సమయం. ఈ వేడి కాలంలో స్విమ్మింగ్ పూల్‌లో ఆడుకోవడం వారికి ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. చల్లటి నీటిలో స్నానం చేస్తూ పిల్లలు కేవలం వినోదం మాత్రమే కాకుండా ఆరోగ్యాన్ని కూడా పెంపొంది ంచుకుంటారు. స్విమ్మింగ్ వల్ల శరీరానికి వ్యాయామం అవుతుంది, శ్వాసకోశం బలపడుతుంది, మరియు శక్తి పెరుగుతుంది .పిల్లలు స్విమ్మింగ్ పూల్‌లో ఆటలు ఆడుతూ, నవ్వుతూ గడిపే క్షణాలు వారి బాల్యాన్ని మరింత మధురంగా మారుస్తా యి. అయితే, పెద్దల పర్యవే క్షణ చాలా అవసరం. భద్రతా నియమాలు పాటిస్తూ, పిల్లలకు సరైన గైడెన్స్ ఇస్తే ఈ సమ్మర్ హాలిడేస్ మరింత సురక్షితంగా, ఆనందంగా మారుతాయన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వెంటనే చేపట్టాలని బారాస ధర్నా



**మోత్కూరు, మే 05 (వార్త వేదిక సూర్య) :** మోత్కూరు మార్కెట్ యార్డులో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోళ్లను చేపట్టాలని భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక మార్కెట్ యార్డులో రైతుల పోసిన ధాన్యాన్ని రైతులతో కలిసి బారాస నాయకులు పరిశీలిం చారు.అనంతరం వ్యవసాయ మార్కెట్ అధికారులతో చర్చించారు. ధాన్యం జాప్యాన్ని అధికారుల వైఖరి నిరసిస్తూ మోత్కూరు బిభువనగిరి రహదారిపై ధర్నా నిర్వహిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రం నెలరోజుల క్రిందట మార్కెట్ లో ప్రారంభించి తూకాలు వేయకుండా జాప్యం చేయడం వల్ల దళారుల చేతిలో రైతులు మోసపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అరకొరగా పెడుతున్న ధాన్యం కొనుగోళ్లను 40 కేజీల తూకంలో 2,3 కేజీల తరుగు పేరుతో కోత విధిస్తూ ప్రభుత్వ పెద్దలు మిల్లర్లతో కుమ్మక్కై రైతులను ముంచుతున్నారని ఆరోపించా రు.ఆ కాల వర్షాలు వస్తే రైతులు ఆగమై అప్పుల పాలు అయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి కోపం వేసిన ధాన్యాన్ని మార్కెట్ నుండి మిల్లర్లకు తరలించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మండల, పట్టణ అధ్యక్షులు పోన్నే బోయిన రమేష్,జంగ శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కొనతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేందర్ నాథ్, బారాస పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేశం,మాజీ రైతు బంధు సమితి మండల అధ్యక్షులు కొండ సోం మల్లు, కౌన్సిలర్ సుల్తాన్ స్వామి, డివిఎం ఎస్ జిల్లా నాయకులు దాసరి తిరుమలేష్, మాజీ ఎంపిటిసి పానుగుల్ల విష్ణుమూర్తి, మాజీ సర్పం చులు బయ్యని పిచ్చయ్య, బత్తిని తిరుమ లేష్,. బిఆర్ ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ పొన్నె బోయిన మత్స్యగిరి,మండల, పట్టణ నాయకులు కడమంచి వస్తాద్, నేర్లకంటి మత్స్య గిరి, పసునూరి సత్తిరెడ్డి,కూరెళ్ల పరమేష్, పురుగుల మల్లయ్య, నల్ల ప్రభాకర్, కోక బిక్షం, చేతరాశి వెంకన్న, అన్నందాసు విద్యాసాగర్, మొరిగాల వెంకన్న, బందెల శ్రీను,లోతుకుంట అనిల్, బుర్ర వెంకన్న,బాలగాని శ్రీను, కొము రయ్య ,రాము, క్రిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.


యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 339
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
బుధవారం,
మే 6, 2026

# రాత్రి వేళల్లో దర్జాగా మట్టి దందా

- అసైన్డ్ భూముల అడ్డగా మట్టి తవ్వకాలు
- కోట్ల విలువచేసే మట్టి తరలింపు
- చోద్యం చూస్తున్న అధికారులు పోలీసులు
- మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్



**మహేశ్వరం, మే 5,వార్త వేదిక సూర్య:** మహేశ్వరం మండల పరిధిలోని దుబ్బచర్ల, ఎన్టీఆర్ తండా, కొత్త తండా, గంగారం, ఉప్పుగడ్డ తండా, కావలోని భాయ్ తండా సమీపంలోని అసైన్డ్ భూములలో ప్రతిరోజు అర్ధ రాత్రిలో మట్టి మాఫియా యదేచ్ఛగా మట్టి దందాలను నడుపుతున్నారు. ఇంత పెద్ద మొత్తంలో మట్టి దందాను నిర్వహిస్తుంటే అధికారులు, పోలీసులు పట్టించుకోకపోవడంపై ప్రజలు, రైతులు అసహనం వ్యక్తపరుస్తున్నారు. రాత్రి సమయంలో మట్టి టిప్పర్లు నడుపుతుంటే పోలీస్, పెట్రోలింగ్ ఎస్ ఓ టి నిఘా సంస్థలు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇంత పెద్ద పెద్ద ఎత్తున నడుపుతుంటే చూసి చూడనట్లు అధికారులు వ్యవహరించడంతో మట్టి దందా వ్యాపారస్తులు రెచ్చిపోతున్నారనే సందేహాలు కలుగుతున్నాయి. ఉప్పుగడ్డ తండా, కావలోని భాయి తండా అసైన్డ్ భూములలో ప్రతిరోజు వందల కొద్ది మట్టి టిప్పర్లు తిరుగుతున్న అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అసైన్డ్ భూములలో పెద్ద ఎత్తున మట్టి దందాలు జరుగుతున్నట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా మట్టిని విక్రయిస్తున్నారు. అసైన్డ్ భూములను అడ్డగా మార్చుకొని మట్టి తవ్వకాలను జోరుగా నడిపిస్తున్న వ్యాపారస్తులు. రాత్రి 9,10 గంటల సమయంలో భారీ వాహనంలో హిటాచ్ లను అసైన్డ్ భూములకు తరలించటం జరుగుతుంది. ఉదయం 6 గంటల లోపు తిరిగి భారీ వాహనం ద్వారా హిటాచిలను



తరలించడం ఆనవాయితిగా జరుగుతుంది. కోట్లకు కోట్ల విలువ చేసి మట్టిని తరలిస్తున్న అధికారులు, పోలీసులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారనే సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాత్రిపూట భారీ టిప్పర్లతో మట్టి వ్యాపారాలను నడుపుతున్నారని అంటున్నారు. ఉప్పుగడ్డ తండా, కావలోని భాయ్ తండా, మన్ సాన్ పల్లి, దుబ్బచెర్ల, పెంద్యాల గ్రామస్తులు మట్టి టిప్పర్ల శబ్దాలతో రాత్రిపూట బెంబేలెత్తిపోతున్నారు. వ్యాపారస్తులు వారి ధన బలంతో అధికారులను లో బరుచుకొని మట్టి వ్యాపారాలను కొనసాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో ధ్వని, వాయు కాలుష్యంతో తండా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రెవెన్యూ అధికారులు, పోలీసులు కఠినంగా వ్యవహరిస్తేనే ఈ మట్టి దందాకు బ్రేకులు వేయవచ్చని ప్రజలు విశ్వసిస్తున్నారు.

### విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాము

**తాసిల్దార్ చిన్న అప్పలనాయుడు.**



అసైన్డ్ భూములలో మట్టిని విక్రయించిన అక్రమంగా అమ్మకాలు చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటాం. అసైన్డ్ భూములలో మట్టి వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకొని వాహనాలను సీజ్ చేస్తాము. సదరు వ్యాపారస్తులపై రెవెన్యూ చట్ట ప్రకారం శిక్షిస్తాం..

## సుస్థిర పాలన భాజపాతోనే సాధ్యం



**మోత్కూరు, మే 05 ( వార్త వేదిక సూర్య ):** దేశంలో సుస్థిర పాలన అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపరిచి ఇటీవల జరిగిన 5 రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 3 రాష్ట్రాలు బిజెపి కైవాసం చేస్తుందని ఆ పార్టీ మండల ఉపాధ్యక్షులు,పనకబండ ఉప సర్పంచ్ రాధారపు మల్లేశం అన్నారు. మూడు రాష్ట్రాల బిజెపి విజయంపై మండలంలోని పనకబండ గ్రామంలో సోమవారం రాత్రి బిజెపి నాయకులు బాణసంచా కాల్చి, విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పంజాబ్ తెలంగాణ రాష్ట్రాలలో కూడా బిజెపి విజయం ఖాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పైళ్ల సతీష్,స్థానిక నాయకులు నల్ల పోగుల వెంకటేష్,నిలిగొండ జయమ్మ,బత్తిని జయరాములు,మార్గం సుజాత, బత్తిని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కో ఆప్షన్ సభ్యుల ఎంపిక అర్ధంతరంగా వాయిదా




**మోత్కూరు మే05 (వార్త వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎంపిక ప్రక్రియ అర్ధంతరంగా వాయిదా పడింది. నాలుగు కో ఆప్షన్ సభ్యుల నియామకానికి సంబంధించి 16 మంది అభ్యర్థులు దరఖాస్తుహాచేసుకున్నారు.ఈ నేపథ్యంలో సభ్యుల నియామకం కోసం మంగళవారం మునిసిపల్ అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కోరం కోసం అవసరమైన 11 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. సమావేశంలో కో ఆప్షన్ సభ్యుల ఎంపికకు సంబంధించి తీర్మానం ప్రవేశపెట్టగా, సభ్యుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపద్యంలో కొందరు వార్డు కౌన్సిలర్ సమావేశాన్ని బహిష్కరణ చేశారని సమాచారం.ఇదిలా ఉండగా.మరి, కొందరు పార్టీ నాయకులు జోక్యం చేసుకొని పార్టీ కార్యాలయంలో అంతర్గత చర్చలు ,జరిపినా ఫలితం లేకపోయింది. ప్రధానంగాహకౌన్సిలర్ల మధ్య సఖ్యత కుదరకపోవడంతో నిర్ణయం తీసుకోవడం సాధ్యపడలేదు. దీంతో కౌన్సిల్ సభ్యుల ఆమోదానికి మధ్యాహ్నం 2.30 గంటల వరకు సమావేశాన్ని వాయిదా వేశారు. అయితే నిర్ణయించిన సమయానికి తిరిగి సమావేశం ఏర్పాటు చేయగా కౌన్సిలర్లు ఎవరూ హాజరుకాకపోవడంతో సమావేశం మళ్లీ వాయిదా పడింది.కో ఆప్షన్ సభ్యుల ఎంపికకు సంబంధించి తదుపరి సమావేశాన్ని కౌన్సిల్ నిర్ణయం మేరకు నిర్వహిస్తామని మున్సిపల్ కమీషనర్ కే. సతీష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ చైర్మెన్ పరిశీలన





**మోత్కూరు, మే 05 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని అనాజిపురం, మోత్కూరు, ఆత్మకూరు (ఎం) మండలంలోని కప్రాయపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం పిఎసిఎస్ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న క్వింటాకు 23 89 మద్దతు ధర పొందాలని కోరారు. రైతులకుఏలాంటి అంతరాయం కలగకుండా లారీలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అనంతరం రైతులకు చైర్మెన్ మజ్జిగ పంపిణీ చేశారు.

## రైతు వారోత్సవాలకు నేడు మోత్కూరుకు ఎమ్మెల్యే రాక

**మోత్కూరు, మే 05 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలను రైతు సేవా సహకార సంఘం, వ్యవసాయ మార్కెట్ కమిటీ సంయుక్తంగా ఆధ్వర్యంలో ఈ నెల 06న స్థానిక వ్యవసాయ మార్కెట్ లో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ హాజరవుతున్నారని పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం పిఎసిఎస్ పాలకవర్గం తిరిగి బాధ్యతలు ఈ నెల 06న పిఎసిఎస్ పాలకవర్గం బాధ్యతలు చేపట్టనుంది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొంటారని వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు ,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కో ఆప్షన్ సభ్యుల ప్రమాణ స్వీకారంలో ప్రభుత్వ విప్




**యాదగిరిగుట్ట మే 5 ( వార్త వేదిక సూర్య) :** ఋన్సిపాలిటీలో నలుగురు కో ఆప్షన్స్ సభ్యుల ఎన్నిక ప్రమాణస్వీకారం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హాజరయ్యారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన పట్టణంలో గౌలికార్ అరుణ, సయ్యద్ రహిమ, బండి జంగమ్మ, షరీఫ్ కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఎన్నికైన వారికి ధ్రువపత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్,వైస్ చైర్మన్ రమ్య రామచందర్, వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు అవగాహన





**మోత్కూరు, మే 05 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు కల్పిస్తున్న ఉపాధి హామీ కూలీల రోజువారి సంఖ్య పెంచడానికి మండలంలోని సదర్శాపురం గ్రామ ఉపాధి హామీ కూలీలకు మంగళవారం ఆ గ్రామ స్పెషల్ ఆఫీసర్,ఇరిగేషన్ ఏఈ అఖిల్ సర్పంచ్ మునుకుంట్ల నీలకంఠం ఆ గ్రామ పరిధిలోని కొమ్మూరిబావి వద్ద అవగాహన కల్పించారు.అనంతరం సర్పంచ్ నీలకంఠం ఉపాధి కూలీలకు మజ్జిగ ఓఆర్ఎస్ పాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ ఉపాధి హామీ కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి నారసింహుని హుండీ ఆదాయం రూ.2.48 కోట్లు





**యాదగిరిగుట్ట మే 5 ( వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి హుండీలను మంగళవారం ఆలయ సిబ్బంది లెక్కించారు. ఎస్పీఎఫ్ హోంగార్డుల భద్రత నడుమ స్వామి వారి హుండీలను కొండకింద సత్యనారాయణ స్వామి మండపంలోకి తరలించి ఈవో భవాని శంకర్, ఆలయ చైర్మన్ నరసింహమూర్తి పర్యవేక్షణలో కౌంటింగ్ చేపట్టారు. భక్తుల చేత వచ్చిన 36 రోజుల హుండీ ఆదాయం 2,48,53,666 రూపాయలు వచ్చాయి. స్వామివారికి మిశ్రమ బంగారం 64 గ్రాములు, మిశ్రమ వెండి 3 కిలోలు విదేశీ కరెన్సీ అమెరికా312 డాలర్లు, ఆస్ట్రేలియా 40 డాలర్లు, ఇంగ్లాండ్ 55 పౌండ్స్, నేపాల్ 55, మలేషియా 28 సింగపూర్ 9 కెన్యా 100 స్వీడన్ 20 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.







Printed, Published and [redacted]ned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at [redacted]RYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Na[redacted]r, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**